## వ్యవసాయ రంగంలో మహిళలు రాణించాలి




వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 27 మార్చి, 2026 | పేజీలు :08

## నిర్భయ నిధులతో మహిళల భద్రతకు పెద్దపీట



వివరాలు మెయిన్‌లో...

# ఏజెన్సీలో మక్కలు కొనేదెవరు?

కేంద్రాల ఏర్పాటుపై సర్కారు నిర్లక్ష్యం *కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ 2.400*మార్కెట్‌లో లభిస్తున్నది రూ 1800 లోపే * ఏజెన్సీలో దళారుల దోపిడీతో రైతులకు తీరని నష్టం



**ప్రజాపక్షం/గూడూరు;**మక్కల దిగుబడులు పెరిగే అవకాశం ఉన్నందున మహబూబాబాద్ జిల్లాలో మార్కెఫెడ్ కేంద్రాలు పెంచాలని రైతులు కోరుతున్నారు.ఓ వైపు కోతుల మెడద నెలకొని రైతులు నానా ఇబ్బందులు పడుతున్నా సర్కారు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నానా తిప్పలు పడి యక్కలు పండించిన రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోకుండా చాడాలని ఇందుకోసం మార్కెఫెడ్ కేంద్రాలను పెంచాలంటున్నారు. గూడూరు మండలం పరిధిలో ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు.

**మార్కెఫెడ్ కేంద్రాల ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం**

మార్కెడ్‌ఫెడ్ కేంద్రాల ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వ నిర్త్క్ష్యం ఫలితంగా మక్క రైతులు నష్టపోతున్నారు. ఈ యాసింగి సీజన్ వరి తర్వాత ప్రధానమేన పంట మక్కజోన్న దిగుబడులు వస్తున్నా కొనుగోళ్లు లేవు బీఆర్ఎస్ పాలనలో మక్కల కొనుగోలుకు మహబూబాబాద్ జిల్లాలో నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వీటీని రెండు కు తగ్గించడంతో దళారులు దందా పెరిగి రైతులకు మద్దతు ధరలు అభించడం లేదు. జిల్లాలో ఈ యాసింగి సీజన్‌లో 1.03.974 ఎకరాల్లో రైతులు మక్కజొన్న సాగు చేశారు. విత్తన కంపెనీల తో ఆగ్రిమెంట్ చేసుకున్న రైతులు గంగారం గార్ల గూడూరు కేసమేద్రం కొత్తగూడ మహబూబాబాద్ నెల్లికుదురు ప్రాంతాల్లో సీడ్ కోసం పంట వేశారు. మరికొందరు పౌల్ట్రీ యజమానులతో ఒప్పందం చుసుకొని సాగు చేసిన రైతులు సైతం ఉన్నారు. జిల్లాలో నీటి వనరులుండడంతో ఈ సారి దిగుబడి భారీగా పెరిగే అవకాశం ఉంది. గత సెప్టెంబర్ ఆక్టోంబర్ పంట వేసిన రైతులు ఇప్పటికే కోతులు మొదలుపెట్టారు.కానీ మక్కలను ఎక్కడ అమ్ముకోవాలో తెలియక ఇబ్బందులు పడుతూన్నారు.మరో వారం రోజుల్లో కోతలు ముమ్మరం కానున్నాయి. గతేడాది కేంద్ర ప్రభుత్వం మక్కలు క్వీంటాలుకు కనీస మద్దతు ధర రూ.2.225 గా ప్రకటించగా దళారులు రూ.1,700 నుంచి రూ. 1800 వరకే కొనుగోలు చేయడంతో రైతులు నష్టపోయారు. ఈఏడాది మద్దతు ధర రూ.2.400 కు పెంచినా ఎంతవరకు వ్యాపారులు కొనుగోలు చేస్తారనేది సందేహంగా ఉంది. మార్క్‌ఫెడ్‌కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే వద్దతు ధర లభిస్తుందని రైతులు చెబుతున్నారు. మార్కెటింగ్ శాఖ కొనుగోలుకు ముందుకు వచ్చినా అక్కడ వ్యాపారుల ఇష్టంపైనే ఈధారపడి ఉంటుంది. బీఆర్ఎస్ పాలనలో జిల్లాలో నాలుగు మార్క్‌ఫెడ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం తో మక్కల కొనుగోళ్లు పెరిగి రైతులకు గిట్టుబాటు దక్కింది ఈసారి కేవలం కేసముద్రం మహబూబాబాద్ లో మాత్రమే కేంద్రాలు చేస్తామని సర్కారు పేర్కోన్నా నేటీకీ కార్యరూపం దాల్చలేదు.

## సింగరేణికి ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.50 వేల కోట్ల బకాయిలను చెల్లించాలి



ఎఐటియుసిఅధ్యక్ష, కార్యదర్శులు సీతారామయ్య, రాజ్ కుమార్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**సింగరేణికి ఈ ప్రభుత్వం చెల్లించవలసిన 50,000 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి సేవ్ యాత్ర కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి ఏరియాలోని కెటికె 5 ఇంక్లైన్, కేటీకే ఓ సి త్రీ,అలాగే అన్ని గనులపై నిర్వహించిన గేట్ మీటింగ్ లలో వారు పాల్గొని మాట్లాడుతూ, కార్మికుల హక్కుల సాధ సింగరేణి పరిరక్షణ సింగరేణి యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెండింగ్లో ఉన్న అనేక సమస్యలను స్ట్రక్చర్ కమిటీ మీటింగ్ లో గుర్తింపు సంఘంగా సీ ఎండితోనే చర్చించిన మారుపేర్ల సమస్య, సొంతింటి పథకం, పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ రద్దు, మెడికల్ బోర్డు పాత పద్ధతిలో కొనసాగించాలని, నూతన బొగ్గు గనులు ప్రారంభించాలని, అదే విధంగా సింగరేణికి ప్రభుత్వం చెల్లించాల్సిన 50 వేల కోట్ల బకాయిలను చెల్లించి సింగరేణి యొక్క మనుగడను కాపాడాలని ఈ సందర్భంగా వారి కార్మికులకు తెలిపారు. నిత్యం కార్మికుల పక్షాన పోరాడేది సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి మాత్రమేనని, కార్మిక సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని 30న జరిగే హెడ్ ఆఫీస్ ముట్టడిని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ గేట్ మీటింగ్లో ఎఐటియుసి సెంట్రల్ కమిటీ డిప్యూటీ సెక్రటరీలు వీరభద్రయ్య, వైవి రావు, ముష్కే సమ్మయ్య,మడ్డి ఎల్లయ్య , ఎఐటియుసిబ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, ఆసిఫ్ పాషా, జి.శ్రీనివాస్, నూకల చంద్రమౌళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి



శాసనసభలో ప్రస్తావించిన ఎమ్మెల్యే నాయిని

**ప్రజాపక్షం/హనుమకొండ :** రాష్ట్ర శాసనసభలో గురువారం జరిగిన సమావేశంలో వరంగల్ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కీలక ప్రజా సమస్యలను సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకు అధిక శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన స్పష్టం చేశారు.ఎన్నో ఏళ్ల పోరాటాల ఫలితంగా సాధించిన కోచ్ ఫ్యాక్టరీ ద్వారా ప్రాంతీయ యువతకు ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. భజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అంశంలో సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై అన్ని పార్టీల ఎమ్మెల్యేలు మద్దతు తెలపాలని ఆయన కోరారు.

**పోలీస్ శాఖ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే నాయిని..**

మల్టీ జోన్ ప్రమోషన్లు, ఏఆర్ నుంచి సివిల్ విభాగానికి కన్వర్షన్ వంటి అంశాలు చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉండటాన్ని ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు. 40 శాతం రిజర్వేషన్ అమలు కాకపోవడం వల్ల పోలీస్ సిబ్బందికి తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి దాదాపు 20 సంవత్సరాలు వెనుకబడిందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని ఈ సమస్యలను పరిష్కరించాలని సభ ద్వారా ప్రభుత్వానికి విన్నవించారు.

## సురక్షితమైన డ్రైవింగ్ చేయాలి:ఎస్ఐ

**ప్రజాపక్షం / వేలేరు :** వాతావరణం వల్లవచ్చే ప్రమాదాలను ముందుగానే ఊహించి వాటిని నివారించడానికి చేసే సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులను పాటించాలని ఎస్సై ఎ సురేష్ అన్నారు.గురువారం వేలేరు మండల కేంద్ర లోని పలుకూడలల్లో సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతి,నియమాలను పాటిస్తూ వాహనాల మధ్య తగినంత దూరంగా ఉంటూ ముందుచూపుతో ప్రశాంతంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలని డిఫెన్సివ్ డ్రైవింగ్ గూర్చి పలు అంశాలను వాహనదారు లకు,పాదచారులకు గురువారం వివరించారు.

## 30న నడికూడలో ప్రీమియర్ లీగ్

**ప్రజాపక్షం/నడికూడ:** నడికూడ మండలంలోని అన్ని గ్రామాల యువ క్రీడుకారులను ప్రోత్సహించే విధంగా పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30 న కొకొండ గ్రామ గుట్టల గ్రౌండ్ లో నడికూడ మండల యువతలో క్రీడాస్ఫూర్తిని నిలిపి మంచి బాటలో నడిచేల నడికూడ ప్రీమియర్ లీగ్‌ని నిర్వహించడం జరు గుతుందని ఈ టోర్నీకి ఆర్గనైజర్స్ గా సుహీధర్ చంద్ర,రామంచ రాజేందర్ (పోచంపల్లి ఫౌండేషన్ సభ్యులు) బాధ్యత తీసుకొని క్రీడలను నిర్వహిస్తున్నామని మండలంలోని యువత అధికసంఖ్యలో పాల్గొని నడికూడ ప్రీమియర్ లీగ్ ను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ పోచంపల్లి ఫౌండేషన్ సుహీధర్ చంద్ర,రామన్ రాజేందర్,అన్ని గ్రామాల కెప్టెన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి స్వర్ణకు అభినందనలు



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్ :** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియామకం అనంతరం ఎర్రబెల్లి స్వర్ణ నివాసంలో ఫోటో అండ్ వీడియో జర్నలిస్ట్ సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు అభినందనలు తెలియజేసి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గోకారపు శ్యామ్ కుమార్, అధ్యక్షులు సంపేట సుధాకర్, కార్యదర్శి బొల్లు అమర్, కార్యవర్గ సభ్యులు బొడిగె శ్రీను, తోట తిరుమల్, చేతి శ్రీనివాస్,నామని రమేష్ లు పాల్గొన్నారు.

## ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళా

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** తెలంగాణ రాష్ట్ర ఆహార పరిరక్షణ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళా మార్చి 30న నిర్వహించడం జరుగుతుందని ఆహార భద్రత అధికారి సిహెచ్ వినీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్, రిజిస్ట్రేషన్లు పొందడం, రెన్యువల్ చేసుకోవాలన్నారు.

# రైస్ మిల్లర్లు వరిధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి వరి ధాన్యం కొనుగోలుపై జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం

**ప్రజాపక్షం/హనుమకొండ:** జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లు దిగుమతి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో రబీ సీజన్ కు సంబంధించి రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు, దిగుమతి, తదితర అంశాలపై జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆయా ప్రాంతాలలో ఉన్న రైస్ మిల్లులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కేటాయింపులు చేయనున్నట్లు తెలిపారు. సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వచ్చిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం దిగుమతి చేసుకోవాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ధాన్యం కేటాయింపు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి రైస్ మిల్లర్లు తీసుకురావాలని తెలిపారు. ధాన్యం కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ప్యాడీ క్లీనర్ల ద్వారా శుభ్రపరచిన ధాన్యాన్ని బిల్లులకు పంపించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు తమ రైస్ మిల్లులో ధాన్యాన్ని భద్రపరచుకునేందుకు వీలుగా సరైన స్థలాన్ని ఉండేటట్లు చూసుకోవాలన్నారు. మిల్లులకు నేరుగా వచ్చిన ధాన్యాన్ని తీసుకోవద్దని మిల్లర్లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎండి వాజిద్ అలీ, జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులతో పాటు జిల్లాకు సంబంధించిన రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# అజర హాస్పిటల్ వైద్య సేవలలో లోపం లేదు

### 60 ఏండ్ల వ్యక్తికి సమగ్ర వైద్య సేవలు అందించాం

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** అజర హాస్పిటల్స్ లో 60 సంవత్సరాల వయస్సు గల పురుష పేషెంట్ సంక్లిష్ట రుమాటిక్ వాల్వులార్ హృదయ వ్యాధి ఉన్న నేపథ్యంలో సమగ్ర, ఆధునిక వైద్య సేవలను అందించిందని అజర యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. పేషెంట్‌ని గత నెల19న ఆసుపత్రిలో చేర్చగా ప్రామాణిక వైద్య విధానాల ప్రకారం, కరోనరీ అంజియోగ్రాఫీ సహా పూర్తి స్థాయి పరీక్షలు నిర్వహించబడ్డాయని,పేషెంట్ పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, ఈ నెల 4న కార్డియోవాస్కులర్, థొరాసిక్ శస్త్రచికిత్స నిపుణుల పర్యవేక్షణలో అధిక ప్రమాదంతో కూడిన మిత్రల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్, ట్రైకస్పిడ్ వాల్వ్ రిపేర్ విజయవంతంగా నిర్వహించబడిందని తెలిపారు. శస్త్రచికిత్స,తక్షణ శస్త్రానంతర నిర్వహణ అన్ని ప్రామాణిక వైద్య మార్గదర్శకాల ప్రకారం జరిగిందని, శస్త్రచికిత్స అనంతరం పేషెంట్ కి దీర్ఘకాలిక క్రిటికల్ కేర్ అవసరమైందని, మెకానికల్ వెంటిలేషన్, సిటీఐసియు, ఎంఐసియులో నిరంతర పర్యవేక్షణ అందించబడిందని తెలిపారు. చికిత్స సమయంలో మల్టీఆర్గన్ డిస్ఫంక్షన్ వంటి తీవ్రమైన సంక్లిష్టతలు అభివృద్ధి చెందాయని,ఆసుపత్రి వైద్య బృందం తక్షణమే అధునాతన యాంటీబయాటిక్, యాంటీఫంగల్ చికిత్సలు, రెనల్ రీప్లేస్‌మెంట్ థెరపీ (హీమోడయాలిసిస్), ట్రాకియోస్టమీ వంటి చికిత్సలను ఆధారభూత వైద్య ప్రమాణాల ప్రకారం అమలు చేసిందని పేర్కొన్నారు. పేషెంట్ మొత్తం 31 రోజులపాటు ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స అందించబడిందని, ఈ కాలంలో నిరంతర మల్టీడిసిప్లినరీ కేర్, సమగ్ర నిర్వహణ ద్వారా పేషెంట్ పరిస్థితిలో కొంత మెరుగుదల, మధ్యమధ్యలో అతని పరిస్థితి స్థిరత్వం కనిపించిందని తెలిపారు. దీర్ఘకాలిక క్రిటికల్ కేర్ అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, పేషెంట్ ని మరింత ఉన్నత స్థాయి కేంద్రానికి తరలించే ప్రణాళిక రూపొందించబడిందని, చికిత్స మొత్తం కాలంలో, పేషెంట్ కుటుంబ సభ్యులతో వైద్య బృందం పారదర్శకంగా, నిరంతరంగా సమాచారాన్ని అందించినట్లు తెలిపారు. పేషెంట్ ఆరోగ్య పరిస్థితి, భవిష్యత్ పరిస్థితులు, కొనసాగుతున్న చికిత్స అవసరాలపై సమగ్ర కౌన్సెలింగ్ ఇవ్వబడిందని, తదుపరి, పేషెంట్ కుటుంబ సభ్యులు దీర్ఘకాలిక క్రిటికల్ కేర్ కొనసాగించడంలో ఆర్థిక ఇబ్బందులను వ్యక్తం చేశారని, అందువల్ల, కుటుంబ సభ్యుల సమ్మతితో, పేషెంట్ని ఉన్నత కేంద్రానికి తరలించేందుకు ఏర్పాట్లు చేయబడ్డాయని,అంబులెన్స్‌లో తరలింపు సమయంలో, పేషెంట్కి అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్ట్ జరుగగా వెంటనే సీపీఆర్ వంటి అత్యవసర పునరుద్ధరణ చర్యలు చేపట్టినప్పటికీ, అన్ని ప్రయత్నాలు విఫలమై పేషెంట్ని రక్షించలేకపోయామని తెలిపారు.

అజర హాస్పిటల్ అన్ని అవసరమైన వైద్య చికిత్సలు, పర్యవేక్షణ, సహాయక సేవలు ప్రామాణిక చికిత్స మార్గదర్శకాల ప్రకారం అందించబడినట్లు మరోసారి ధృవీకరిస్తోందని,తమ ఆసుపత్రి ఎల్లప్పుడూ ఉన్నత నాణ్యత, నైతికత, పేషెంట్ కేంద్రిత సేవలను అందించడంలో కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా చదివితే లక్ష్యాన్ని చేరుకోవచ్చు

### తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివితే లక్ష్యాన్ని చేరుకోవచ్చునని, చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేలా విషయసేకరణ చేసి భద్రపరచాలని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. గురువారం హంటర్ రోడ్ లోని జానపద గిరిజన విజ్ఞానపీఠాన్ని వీసీఆచార్య వెలుదండ నిత్యానందరావు సందర్శించారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వీసీఆచార్య వెలుదండ నిత్యానందరావు, కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యులు కెయూ బన్న అయిలయ్య పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావు మాట్లాడుతూ గతంలో పీఠంలో జరిగిన పరిశోధనలను, పొందుపర్చబడిన పరిశోధనాంశాలను డిజిటలైజేషన్ చేయాలని అందుకు సహకరిస్తానని అన్నారు. అలాగే ఈ విద్యాసంవత్సరానికి కొత్తకోర్సులను ప్రవేశపెట్టడానికి సుముఖత వ్యక్తం చేశారు. ఆచార్య బన్న అయిలయ్య మాట్లాడుతూ పీఠానికి తనకు ఉన్న సంబంధాన్ని విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యార్థులకు భాషా ప్రావీణ్యంపై, సాహిత్యంపై అవగాహన కల్పించారు. జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న మాట్లాడుతూ వీసీ నిత్యానందరావు విద్యార్థుల కోరికమేరకు పీఠంలో తగిన సదుపాయాలు కల్పించారని అలాగే కొత్త కోర్సులు ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఆమెర్ ఆలీఖాన్, పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసాని సురేష్, డాక్టర్ చూరేపల్లి రవి కుమార్, అబ్బు గోపాల్ రెడ్డి టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా సతీష్, బుక్బేరర్, సిద్దోజు సునంద, గెస్ట్ లెక్చరల్ డాక్టర్ నోముల రాజు, డాక్టర్ సిబ్బంది ఆంజనేయులు, ఆశోక్, సులోచన, కస్తూరిబాయి, పరిశోధకులు సోనబోయిన సతీష్, శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి కమిషన్ చైర్మన్‌ను కలిసిన కలెక్టర్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ హనుమకొండలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.టీజీ ఎన్పిడిసిఎల్ అతిథి గృహంలో కలెక్టర్, బీసీ కమిషన్ చైర్మన్‌ను ఆత్మీయంగా కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంక్షిప్తంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో టీజీ ఎన్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ మధుసూదన్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గొదిరే ..పని అదిరే

**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని ప్రజలకు నిత్యం విద్యుత్ వెలుగులు అందించేందుకు ప్రాణాలకు తెగించి సిబ్బంది చేసే సాహసాలు, శ్రమ చాలామందికి కనిపించవు. గురువారం ఇంచెన్ చెరువుపల్లి గ్రామ పరిధిలో విద్యుత్ లైన్ క్లియరెన్స్ లో భాగంగా చెట్ల కొమ్మలను తొలగించేందుకు అన్మ్యాన్డ్ వర్కర్ గొదిరె సూరయ్య విద్యుత్ తీగలపై నడిచి వెళ్తూ సర్కస్ ఫీట్లను తలపించేలా చేసిన పనులు విద్యుత్ సిబ్బంది కష్టాలకు ప్రతిబింబంగా కనిపిస్తున్నాయి. మండు వేసవిని సైతం లెక్కచేయకుండా రైతులకు విద్యుత్ ఆటంకాలు లేకుండా ఉండేందుకు తీగల వెంట ఉన్న సమస్యలను తొలగించేందుకు వెంకటాపూర్ ఏఈ రమేష్ ఆధ్వర్యంలో ఏఎల్ఎం కృష్ణాకర్ సిబ్బందితో కలిసి చేస్తున్న పనులలో వెంకటాపూర్ సెక్షన్ లక్ష్మీ దేవి పేట పరిధిలో పనిచేస్తున్న అన్ మ్యాన్డ్ వర్కర్ పనితీరును చూసిన పలువురు గొదిరె సూరయ్య.. పని అదిరిందయ్యా... అంటూ అభినందిస్తున్నారు. కాగా ఎన్పీడీసీఎల్ సీఎండీగా కార్తికేయ మిశ్రా ఉన్న సమయంలో అన్‌మ్యాన్డ్ వర్కర్ వ్యవస్థ అమలులోకి వచ్చింది. 2013 నుంచి వీరు పనిచేస్తున్నారు. విద్యుత్ లైన్ మెన్ కింద సహాయకులుగా వీరిని నియమించారు. అన్‌మ్యాన్డ్ అంటే అనస్కిల్డ్ అని అర్థం. ఎన్పీడీసీఎల్‌లో పనిచేస్తున్న అన్‌మ్యాన్డ్ కార్మికుల శ్రమకు తగ్గ వేతనాలు అందించేలా ప్రభుత్వం , విద్యుత్ శాఖ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్



**ప్రజాపక్షం/సంగెం :** వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్ ప్రీత్ సింగ్ గురువారం సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు సంగెం అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలకగా, ముందుగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్ ఆవరణలో మామిడి మొ క్కను నాటారు,అనంతరం సీపీ పోలీస్ స్టేషన్‌ను సమగ్రంగా పరిశీలించిన కమిషనర్, స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ప్రజల జీవన వి ధానం, స్థానికంగా జరుగుతున్న నేరాలు, రౌడీ షీటర్లు, అనుమానితులపై వివరాలను ఇన్స్‌పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలీస్ సిబ్బంది పనితీరు, బీట్ వ్యవస్థ, పెట్రోలింగ్, రికార్డుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.అనంతరం స్టేషన్‌లో నమోదు అ యిన కేసులు, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టుకు సంబంధించి న అంశాలపై రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషన ర్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగేలా పనిచేయాలని సూచించారు. ఫి ర్యాదులపై వెంటనే స్పందించాలని, విధి నిర్వహణలో అలసత్వం లే కుండా, పారదర్శకంగా సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసీపీ వెంకటేష్, పర్వతగిరి సిఐ రాజగోపాల్, సంగెం ఎస్. ఎస్. ఐ వంశీ కృష్ణతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## టిజిబిఐఎన్ఆర్ఎస్ మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి వివేక్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** టిజిబిఐఎన్ఆర్కెఎస్ మహాసభ పోస్టర్‌ను కార్మిక శాఖ మంత్రి వివేక్ గురువారం ఆవిష్కరించడం జరిగింది. టిజిబిఐఎన్ఆర్కెఎస్ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్ర ఆధ్వర్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఏప్రిల్ 7వ తేదీన జరిగే జిల్లా మహాసభకు రావాలని వారిని ఆహ్వానించగా మంత్రి సానుకూలంగా స్పందించి వస్తున్నారని వారు తెలిపారు. వారి వెంట నాయకులు మహేందర్, కొమురయ్య, నరసింహ, అంజయ్య, శంకరయ్య, శీను, మల్లేష్, తదితరులున్నారు.

## హేమాచల నృసింహుని ఆలయ అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్: కలెక్టర్

ప్రజాపక్షం/మంగపేట :మండలంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం మల్లూరు హేమాచల శ్రీ లక్ష్మీనృసింహ స్వామి ఆలయ అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ వెంటనే సిద్ధం చేయాలని స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సందర్శించి అభివృద్ధి ఏర్పాట్లపై అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి చెంచులక్ష్మి అదిలక్ష్మి చింతామని జల పాతం దైతా అమ్మవార్ల దేవస్థానానికి దర్శనం కోసం అనేకమంది భక్తులు వస్తుంటారని, వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల వసతులు సౌలభ్యాలు ఆలయ అభివృద్ధి పై వెంటనే మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆర్చి నిర్మాణం రోడ్డు విస్తరణ, కళ్యాణ కట్ట కళ్యాణ మండపం వాహనాల పార్కింగ్ స్థలాల ఏర్పాటు ఇతర ఆలయ అభివృద్ధి పనులపై త్వరితగతిన నివేదికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఆచార సాంప్రదాయాలకు ఆటంకం కలగకుండా ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్ ఆర్కిటెక్ బృందం, దేవాదాయ శాఖ డిఈ రమేష్ బాబు, తహసీల్దార్ తోట రవీందర్, ఆలయ ఈవో మహేష్, ఎంపీడీవో బద్రు నాయక్, ఆలయ అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ దేవస్థానం మాజీ చైర్మన్లు యర్రంగారి సురేష్, పూజారి సమ్మయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సంపేట బార్ ఎన్నికల్లో నెక్కొండకు గౌరవం

ప్రజాపక్షం/నెక్కొండ:నర్సంపేట న్యాయస్థాన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నెక్కొండకు చెందిన న్యాయవాది బొద్దుపల్లి అజయ్ కుమార్ విజయం సాధించడం స్థానికంగా ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా నెక్కొండ మండల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆయనను హృదయపూర్వకంగా అభినందించారు. న్యాయవృత్తిలో నిబద్ధత, ప్రజల పట్ల సేవా భావం కలిగిన అజయ్‌కుమార్ ఈ విజయం సాధించడం నెక్కొండ ప్రాంతానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ విజయం అజయ్ కుమార్ వ్యక్తిగత ప్రతిభకు నిదర్శనం మాత్రమే కాకుండా, నెక్కొండ ప్రాంత ప్రతిష్టను మరింత పెంచిన ఘట్టంగా భావిస్తున్నారు.

## హుండీ ఆదాయం రూ.22.93 లక్షలు

ప్రజాపక్షం/కాళేశ్వరం:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ఆలయంలో గురువారం ఈఓ మహేష్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు.కాళేశ్వర ముక్తీశ్వర ప్రధానాలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో 2నెలల పది రోజులకు గాను దేవతా మూర్తులకు భక్తులు సమర్పించిన కానుకల హుండీ ఆదాయం రూ. 22 లక్షల 93 వేలు, 61 యుఎస్ డాలర్లు సమకూరినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.హుండీ లెక్కింపులో పర్యవేక్షణాధికారిగా దేవాదాయ పరిశీలకులు అనిల్ కుమార్ పాల్గొనగా ఈ కార్యక్రమంలో కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, కరీంనగర్, హైదరాబాద్‌కు చెందిన శ్రీ వల్లి సేవా ట్రస్ట్, శ్రీ వెంకట అన్నమాచార్య, నరసింహ సేవా సమితి, శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు, యూనియన్ బ్యాంక్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతిమ వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే కడియం

### అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ఆత్మీయ మిత్రుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి పార్థివ దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అశ్రునయనాలతో నివాళులు అర్పించారు. నరేందర్ రెడ్డితో ఉన్న 30ఏళ్ల అనుబంధాన్ని గుర్తు చేసుకొని కన్నీరు పెట్టుకున్నారు. నరేందర్ రెడ్డి అంతిమ యాత్రలో పాడె మోసి ఆఖరి మజిలీ తెలిపారు. చిరకాల నేస్తాన్ని చివరి వరకు సాగనంపి కన్నీళ్లతో కడసారి వీడ్కోలు తెలిపారు. శోకసంద్రంలో మునిగిన నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తన 30ఏళ్ల రాజకీయ జీవితంలో తన వెంటే ఉంటూ నాకు అండగా నిలిచిన నరేందర్ రెడ్డిని కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. నరేందర్ రెడ్డి మరణం వ్యక్తిగతంగా నాకు, నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని అన్నారు. నరేందర్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, స్టేషన్ ఘనపూర్ పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికులను కన్వర్షన్ చేయాలి

ప్రజాపక్షం, తొర్రూరు : విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కార్మికులకు విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ కంపెనీ చైర్మన్ ధరావత్ సికిందర్ అన్నారు. విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ఆర్టిజన్, ఆన్ మ్యాన్, స్పాట్ బిల్లర్స్, పీస్ రేట్ కార్మికులు మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సికిందర్ మాట్లాడుతూ ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంలలో సుమారు ఇరవై వేల మంది ఆర్టిజన్స్ ఏడేళ్లుగా పని చేస్తున్నారని, అంతకుముందు ఈ కార్మికులందరూ ఇరవై ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలోనే విద్యుత్ సంస్థల్లో పని చేశారని గుర్తు చేశారు. అన్‌మ్యాన్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, జీవో నెంబర్ 11ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ చైర్మన్ పసుపులేటి మధు, కన్వీనర్ బంధారపు శ్రీనివాస్, కో చైర్మన్ పి.నాగరాజు, కో కన్వీనర్ రమేష్, జి.హరిప్రసాద్, ప్రకాశ్, మంద వీరన్న, శ్రీను, వెంకన్న, ఎల్లాగౌడ్, జ్యోతి, సంధ్య, రవీందర్, రవికాంత్, పుల్లయ్య, హరీశ్ పాల్గొన్నారు.

# 16వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికకు కసరత్తు

### ముఖ్య అతిథులుగా ఓడిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం



ప్రజాపక్షం / వరంగల్ : వరంగల్ నగరంలోని 16వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా నూతన అధ్యక్షుని ఎంపిక కోసం కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. 16వ డివిజన్ అధ్యక్షులు దుబ్బాక సంతోష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఓడిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం, పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్ష పదవికి సంబంధించి కార్యకర్తల నుంచి అభిప్రాయాలను సేకరించారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే, కార్యకర్తలకు అండగా ఉండే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ఈ సందర్భంగా ముఖ్య అతిథులు సూచించారు. రాబోయే ఎన్నికలు, పార్టీ బలోపేతంపై చర్చ, ప్రతి కార్యకర్త అభిప్రాయానికి విలువనిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా అధ్యక్షుని ఎంపిక ఉంటుందని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పుస్తకాలకు మనిషి జీవితాన్ని మార్చగల శక్తి వుంది

ప్రజాపక్షం /చెన్నారావుపేట : పుస్తకాలకు మనిషి జీవితాన్ని మార్చగల శక్తి వుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రీడింగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ప్రారంభించారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనిత మురళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పఠన అలవాటును పెంపొందించేందుకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరమన్నారు. పుస్తకాలు మనిషి జీవితాన్ని మార్చగల శక్తి కలిగినవని, విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా గ్రంథాలయాల్లోని విభిన్న విషయాల పుస్తకాలను చదివి తమ ఆలోచన శక్తిని, జ్ఞానాన్ని విస్తరించుకోవాలని సూచించారు. గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిల్వగదులు మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, సృజనాత్మకత పెంపొందించడానికి మార్గదర్శక కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో చదవడానికి కొంత సమయం కేటాయించి, ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని తమ జ్ఞానాన్ని విస్తరించుకోవాలన్నారు. విద్య యొక్క ఆవశ్యకతను, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా మెలగాల్సిన తీరును ప్రశ్నల ద్వారా రాబట్టారు. ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల అన్ని రంగాలలో ముందంజలో ఉండడాన్ని ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. క్రాఫ్ట్ టీచర్ ఇందిరా ఆధ్వర్యంలో విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల వస్తువులను ,బొమ్మలను సందర్శించి అభినందించారు. విద్యార్థుల చేత లైబ్రరీ పుస్తకాలను చదివించారు. రీడింగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ విశేషంగా ఆకట్టుకుంది. వరంగల్ జిల్లా కలెక్టర్ తో సహా అధికారులు సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు దిగారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ , అదనపు కలెక్టర్ , జిల్లా విద్యాశాఖ అధికారి , జిల్లా గ్రంథాలయాల కార్యదర్శి అలివేలు, మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ, డిఎం హెచ్ ఓ , తహసీల్దారు అలీ, మండల అభివృద్ధి అధికారి , ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆత్మకూరును అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సర్పంచ్

ప్రజాపక్షం/ఆత్మకూరు : ఆత్మకూర్ మండల కేంద్రంలో రోడ్లు సైతం కబ్జాకు గురికావడంతో రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలను చూసి న సర్పంచి పర్వతగిరి మహేశ్వరి రాజు సిమెంటు రోడ్డు వేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. గత 30 ఏళ్ల నుండి రోడ్డు లేని కాలనీలో సైతం ఎంతో రిస్క్ తీసుకొని కాంగ్రెస్ సర్పంచి పర్వతగిరి మహేశ్వరి రాజు సిమెంటు రోడ్డు దగ్గర నుంచి వేయించడం అభినందనీయమని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి అన్నారు. ఆత్మకూర్ చరిత్రలో చిన్న అవార్డు రాని గ్రామాన్ని రాష్ట్రస్థాయికి ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడంతోపాటు ఇప్పుడు జాతీయ స్థాయి అవార్డు అందుకునే విధంగా ఆదర్శంగా అభివృద్ధి చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. గ్రామాలలో పార్టీలు ముఖ్యం కాదు గ్రామ అభివృద్ధి ముఖ్యంగా తీసుకుని అభివృద్ధి చేస్తున్న పర్వతగిరి మహేశ్వరి రాజు ఎవరైనా అభినందించకుండా ఉండలేరన్నారు. ఈ సందర్భంగా నేను కూడా శాలువతో సత్కరించి అభినందించానని బయ్యా స్వామి పేర్కొన్నారు. వార్డు మెంబర్లు తనుగుల సందీప్, భయ్యా కుమార స్వామి,టిఆర్ఎస్‌నాయకులుకాంగ్రెస్‌నాయకులుపాల్గొన్నారు.

## వైద్యులు అందుబాటులో ఉండాలి

ప్రజాపక్షం/బచ్చన్నపేట: వైద్యులు అందుబాటులో ఉండాలని, రోగులకు సమయానుగుణంగా వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం మండల పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణుల ప్రసవాల సంఖ్యను మరింతగా పెంచాలని, అందుకు తగ్గట్లుగా వైద్యాధికారులు, ఆశాలు పని చేయాలన్నారు. అనంతరం మండలంలోని మన్సాన్‌పల్లి, లింగంపల్లి, కొన్నె, రామచంద్రాపురం, ఇటికాల పల్లి గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో వివిధ దశలలో ఉన్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి నాణ్యతా ప్రమాణాలను తప్పకుండా పాటించాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో హౌసింగ్ పీడీ మాత్రు నాయక్, ఇతర సంబంధిత అధికారులు, అంగన్వాడిటీచర్లు,ఉపాధ్యాయులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నా రు.

## ఇంటిగ్రేటెడ్ రూరల్, అర్బన్ డెవలప్‌మెంట్‌తో కొడకండ్ల అభివృద్ధి

ప్రజాపక్షం/కొడకండ్ల: ఇంటిగ్రేటెడ్ రూరల్, అర్బన్ డెవలప్‌మెంట్‌తో కొడకండ్ల అభివృద్ధి చెందుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి అన్నారు ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ రూరల్, అర్బన్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి ఐఎన్‌పీసీ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయడం జరిగింది. గ్రామీణ, పట్టణాభివృద్ధిని సమన్వయం చేస్తూ సమగ్ర అభివృద్ధి సాధించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.నియోజకవర్గంలోని కొడకండ్ల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం



ప్రజాపక్షం/రఘునాథపల్లి: మండల కేంద్రంలోని దొడ్డుగుట్ట వద్ద గల శ్రీ అయోధ్య రామాలయం వద్ద నేడు (శుక్రవారం) ఉదయం 10 గంటలకు జరిగే శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్తలైన పాశం నిరంజన్, పాశం దయాకర్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్‌ల సహకారంతో దేవాలయంతోపాటు హనుమాన్ ఆలయం, కళ్యాణ మండపాన్ని పూర్తిగా శుద్ధిచేసి రంగులతో అందంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమారాణి మాట్లాడుతూ నేడు జరుగబోయే శ్రీ సీతారాముల కళ్యాణానికి గ్రామస్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కనులారా వీక్షించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారిక కృపకు పాత్రులు కాగలరని ఆమె కోరారు. నేడు జరుగబోయే శ్రీ సీతారాముల కళ్యాణానికి గ్రామ పంచాయితీ తరుపున సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్‌లు స్వామి వారికి మేళ తాళాలతో పట్టు వస్త్రాలు తలంబ్రాలు తీసుకెళ్లి సమర్పిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలియజేశారు.

## కేంద్రంలోమహిళా,ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ అలాగే మహిళా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అసెంబ్లీలో ప్రస్తావించారు.గురువారం జరిగిన శాసనసభ సమావేశాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి నిరంతరం ఇసుక, బొగ్గు, బూడిద లారీల రవాణా అధికంగా ఉంది కావున ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను, మహిళా పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలనికోరారు.భూపాలపల్లి నియోజకవర్గంలోని శాయంపేట మండలంలో గోవిందాపూర్, పెద్దకోడపాక గ్రామంలోని పంట పొలాలకు సాగునీరు లేకపోవడం వలన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, పంట పొలాలకు నీటిని అందించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. కానీ దానికి పక్క భవనము లేదని, నూతన భవన మును మంజూరి ఇవ్వవలసిందిగా ఎమ్మెల్యే కోరారు.

## కొడకండ్లలో బిఎల్ఒలకు శిక్షణ

**ప్రజాపక్షం/కొడకండ్ల:** కొడకండ్ల తహాశిల్దార్ అనిల్ బాబు అధ్యక్షతన సర్ 2026 సమగ్ర ఓటర్ సవరణ కార్యక్రమంపై బీఎల్వోలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో జరిగినీ శిక్షణలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎల్ఎంటీ సుధాకర్ బీఎల్వోలు ప్రాముఖ్యమైన సూచనలు అందిస్తూ, ఎన్నికల ప్రక్రియలో వారి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేతకాని సేవా ఫౌండేషన్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/కాటారం;**నేతకాని సేవా ఫౌండేషన్ మండల నూతన కమిటీని నేతకాని ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు కొండగొర్ల బానయ్య అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బుధవారం మండలకేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా నూతన కమిటీని నేతకాని నాయకుల అధ్వర్యంలో ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా కుమ్మరి అశోక్,ప్రధాన కార్యదర్శిగా గంట దేవదాస్,కోశాధికారి దుర్గం సాగర్ బాబు,ఉపాధ్యక్షునిగా గాలి సడవలి,గోగుల రరాజేష్,కార్యదర్శి బీరెల్లి రాజయ్య,సలహాదారులుగా గంట సమ్మయ్య,కొండగొర్ల రాంనారాయణ,గోంగిరి రవి,పాగె రంజిత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కుమ్మరి అశోక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యుల సహాకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. నేతకాని బంధువుల సంక్షేమం ,సామాజిక అభివృద్ధి లక్ష్యంగా ఫౌండేషన్ పని చేస్తుందని అన్నారు.కమిటీ సభ్యులతో సమిష్టిగా పని చేస్తానని సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామని అన్నారు.నేతకాని నాయకులు,యువకులు,పాల్గొన్నారు.

## కల్యాణ మహోత్సవం దేవాదాయ శాఖనే అధికారికంగా నిర్వహించాలి

### సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారధి రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబాబాద్:**జిల్లా కేంద్రం లో నేడు ఘనంగా అంగరంగ వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ప్రభుత్వం, దేవదాయ శాఖ నే నిధులు కేటాయించి అధికారికంగా నిర్వహించాలని 33 వ వార్డు కౌన్సిలర్, సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారది రెడ్డి డిమాండ్ చేశారు, ఈ సందర్బంగా రామాలయాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల, అధికారుల తీరు వల్లనే గత 5 ఏండ్లుగా గాంధీపార్క్ లో కాకుండా రోడ్ పైనే సీతారాముల కళ్యాణం జరుగుతోందని అన్నారు. నూతన కూరగాయలు మార్కెట్ ప్రారంభించికూడా ఇలా చేయడం శోచనీయం ఆయన ఆరోపించారు. అరకొర నిధులు, దాతలు ఇచ్చే నిధులు కాకుండా భద్రాచలం తర్వాత అంత పెద్దగా మానుకోట జిల్లా కేంద్రం లో జరిగే శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సం రాష్ట్ర ప్రభుత్వం తరుపున దేవాదాయ శాఖ నే నిధులు కేటాయించి జరపాలన్నారు, దూప దీప నైవేద్యలకు, గుడి అభివృద్ధి కి, భక్తుల అవసరాలకు వాష్ రూమ్స్ ఏర్పాటుకు నిధులు కేటాయించాలన్నారు. ఆలయ అభివృద్ధి కి మెయింటెన్స్ కు వ్యాపార షాపులు నిర్మించి వచ్చే నిధులతో అభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో 18 వ వార్డు కౌన్సిలర్ రేష పల్లి నవీన్, పెరుగు కుమార్, తండ సందీప్, నీలం వెంకటేశ్వర్లు, బానోత్ లింగ్య నాయక్, బండి వెంకట్రామ్ నర్సయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నిస్వార్ధ ప్రజా నాయకుడు ధర్మ భిక్షం

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి




**ప్రజాపక్షం/కురవి:**నిస్వార్ధ ప్రజా నాయకుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం జీవితం నేటి సమాజానికి ఆదర్శనీయమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో బొమ్మగాని ధర్మ బిక్షం15వ వర్ధంతి గీతా పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు దొంతు రాంమ్మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధునిగా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వామ్య ,నిజాం నిరంకుశ పాలనపై పోరాడి, ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించి సిపిఐ నిర్మాణంలో కీలక భూమిక పోషించి దున్నే వాడికి భూమి, గీసే వానికి చెట్టు అనే నినాదం తో మొట్టమొదటిసారి గౌడ కార్మికులకు సంఘాన్ని ఏర్పాటు చేసి అనేక హక్కులు సాధించి పెట్టిన గౌడ జన బాంధవుడు ధర్మ బిక్షం అని కొనియాడారు. పేద పిల్లల కోసం హాస్టల్ ఏర్పాటు చేసి ఎందరో విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించారని, సమాజమే ఇల్లు అనుకొని ఎలాంటి కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోకుండా తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం, ప్రజల హక్కుల పరిష్కారం కోసంఉద్యమాలు చేసిన ఆదర్శ కమ్యూనిస్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, బొల్లం విజయ్, బొల్లం అనిల్, కార్యాల కృష్ణ, ఆవుల మధు, వెంకన్న, ప్రకాశ్ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జీసీడీవో గౌసియా బేగం అన్నారు. గురువారం మండలంలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల ఆవరణను, మరుగుదొడ్లు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని, నీటి సౌకర్యాలను పరిశీలించి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు వంట పాత్రలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం విజయ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ పాలనను సమర్ధవంతంగా అమలు చేయాలి

**ప్రజాపక్షం/జనగామ :**జిల్లాలో డిజిటల్ పాలనను సమర్ధవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయి ఐట మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టరే సందీప్‌కుమార్ ఝూ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్ఐసి హాల్లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఐటి మానిటరింగ్ సెల్‌ను అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి మానిటరింగ్ సెల్ పేరిట ప్రారంభమైన ఈ కేంద్రం ద్వారా ప్రభుత్వ పథకాల అమలు, సేవల పంపిణీ డేటా నిర్వాహణలో పారదర్శకత వేగంగా పెరుగుతాయని వెల్లడించారు. ఈ ఐటి మానిటరింగ్ సెల్ ద్వారా ఈ గవర్నెన్స్ పరిష్కారాలు, పథకాల మానిటరింగ్, ట్రాకింగ్, ప్రభుత్వ పథకాల అమలును సమగ్రంగా పర్యవేక్షించడం, నెట్ వర్క్ కనెక్టివిటి డేటా మానిటరింగ్ విశ్లేషణ, పారదర్శకత ఆవిష్కరణలు, సేవల్లో పారదర్శకతతో పాటు సరికొత్త ఆవష్కరణలు ప్రోత్సహించడం ప్రజా సేవలు, మద్దతు, ప్రజలకు వేగవంతమైన సమర్ధవంతమైన సేవలు అందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. ఈ కేంద్రం ద్వారా ప్రభుత్వ శాఖల పనితీరు మెరుగుపరచడంతో పాటు ప్రజలకు అందించే సేవలు, నాణ్యత మెరుగవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. డిజిటల్ గవర్నెన్స్ ద్వారా సమయం, వనరుల వినియోగం మెరుగై పారదర్శక పరిపాలన సాధ్యమవుతుందన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజలకు వివిధ రకాల సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. జిల్లాలో ప్రజలకు అవసరమైన ముఖ్య సేవలు అంతరాయం లేకుండా అందించేందుకు జిల్లా పరిపాలన కీలక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రధానంగా గ్యాస్ సరఫరా ఇసుక తరలింపు, తాగునీటి సమస్యలపై వెంటనే స్పందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై 18004256605 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. కలెక్టరేట్ సూపరిండెంట్ ఫణికుమార్, ఈడిఎం గౌతమ్ పాల్గొన్నారు.

## బావిలో పడి రైతు మృతి

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని విషాదకర సంఘటన చోటు చేసుకుంది. హెచ్ఎంటీవి రిపోర్టర్ నరసింహన్ నాయక్ మామ అయిన ధారవత్ నార్య వ్యవసాయ బావి వద్ద మోటర్ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు బావిలో పడిపోయి మృతి చెందారు. ఈఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. విషయం తెలిసిన వెంటనే మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ గాజుల గట్టు శివారు నూతన గ్రామపంచాయతీ కి హరిచంద్రతండాకు చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ పరిస్థితులను తెలుసుకుని వారికి దైర్యం చుప్పి భవిష్యత్తులో కుటుంబానికీ తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ సుమిత్ర వీరన్ననాయక్ మాజీ జడ్పిటీసి మహ్మద్ ఖాసీం నాయకలు సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ నాయకుడిని కలిసిన కలెక్టర్లు , ఎస్‌పి శబరీష్



**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల పరిధిలో మచ్చర్ల శివారు లో ఎస్టీ సెల్ జాతీయ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే ఈ సందర్బంగా ఆయన తండ్రి దశదినకర్మ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం మొత్తం కదిలి రావడం విశేషం. మానుకోట జిల్లా కలెక్టర్ స్నేహ జిల్లా ఎస్పీ శబరీష్ ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ ఉన్నతాధికారులు స్వయంగా హుస్సేన్ నాయక్ నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు.ఈసందర్బంగా మృతుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనందరం హుస్సేన్ నాయక్ తో మాట్లాడి వారి కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో దైర్యం చెబుతూ తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇదే విధంగా రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకలు ఎంపి ఈటల రాజేందర్ మాజీ బిసి కమిషన్ సహ్యులు ఆచారి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య జనగామ డిసిపి రాజా మహేంద్రనాయక్ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ మాజీ ఎమ్మెల్యే ధర్మరావు మాజీ ఎంపి సీతారామ్ నాయక్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ బీజేపి జిల్లా అధ్యక్షుడు వెంకన్న కాంగ్రెస్ మానుకోట జిల్లా అధ్యక్షులు ఉమ ప్రజాప్రతినిధులు సామాజీక సంస్థల ప్రతినిధులు స్థానిక నాయకలు పెద్ద ఎత్తున హాజరై మృతునికి నివాళులు అర్పించి హుస్సేన్ నాయక్ ని పరామర్శించారు. గ్రామ ప్రజలు బంధువిత్రులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గోని మృతుని అత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## గూడూరు నుండి జగద్గిరి గుట్ట వరకు బస్సు సర్వీస్ ప్రారంభం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని గూడూరు గ్రామం నుండి జగద్గిరి గుట్ట వరకు బస్సు సర్వీస్‌ను గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప పుల్లయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ బస్సు సర్వీసు ప్రతి రోజు ఉదయం 4 గంటలకు గూడూరు నుండి ప్రారంభమై భువనగిరి ఉప్పల్ ఎక్స్ రోడ్ మీదుగా జగద్గిరి గుట్ట వరకు వెళ్తుందని సాయంత్రం మూడు గంటలకు జగద్గిరి గుట్ట నుండి బయల్దేరి గూడూరుకు రాత్రి 9 గంటల 30 నిమిషాలకు చేరుకుంటుందన్నారు. కావున ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కళ్యాణ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవేందర్, మహేందర్, ఉమామహేశ్వర్, రమేష్, జగన్నాథం, ఎల్లయ్య, కొమురయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/పాలకుర్తి: మండల డీటీఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. అనంతరం డీటీఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల శాఖ అధ్యక్షునిగా శ్రీనివాస్, ఉపాధ్యాక్షులుగా శోభారాణి, కమలాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సూర్య ప్రకాశ్, కార్యదర్శులుగా విజేందర్, ప్రణయ్, జిల్లా కౌన్సిలర్లుగా వెంకట చారి, ఆడిట్ కమిటి కన్వీనర్‌గా శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

# మేడారం సాక్షిగా కాంగ్రెస్‘పాపం’

## పసివాడి రక్తంతో కమిషన్ల జాతర

## బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న

**ప్రజాపక్షం/తాడ్వాయి:**కోట్లాది మంది భక్తుల కొంగుబంగారం, మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద నేడు భయంకరమైన పరిస్థితి నెలకొందని భూక్య జంపన్న అన్నారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తుల రక్షణను గాలికొదిలేసి, కేవలం ప్రచారానికే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఇప్పుడు ఒక పసిబిడ్డ ప్రాణాల మీదకు తెచ్చిందని భూక్య జంపన్న ఆవేదన వ్యక్తం చేశారు. వందేళ్ల చరిత్ర అని డప్పు కొట్టుకున్న రాతి కట్టడాలు, కనీసం వంద రోజులు కూడా తిరగకముందే కుప్పకూలడం ఈ ప్రభుత్వ కుంభకోణాలకు నిలువుటద్దం పడుతుంది. నిర్లక్ష్యానికి బలి కావాలా అని ప్రశ్నించారు. మేడారం గద్దెల వద్ద ఆడుకుంటున్న సమ్మక్క ప్రధాన పూజారి రాణా రమేష్ కుమారుడు యువన్(6)పై నాసిరకం రాతి దిమ్మలు పడి, కాలు రెండు చోట్ల విరిగిపోవడం అత్యంత దారణమని, ఈ ఘటనపై భూక్య జంపన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజారి కుటుంబానికే రక్షణ లేని చోట, సామాన్య భక్తుల పరిస్థితి ఏమిటని ఆయన నిలదీశారు. అధికారుల నిర్లక్ష్యం వలన వరంగల్ ఆసుపత్రిలో ఆ చిన్నారి పడుతున్న వేదనకు సమాధానం చెప్పే వారే లేరా అని ఆవేదన వెలిబుచ్చారు. అధికారుల మంత్రుల కమిషన్లకు కక్కుర్తే ఈ ఘోరానికి కారణమని జంపన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగరంగ వైభవంగా జాతర చేశామని చెప్పుకుంటున్న మంత్రులు, అక్కడ జరిగిన నిర్మాణాల నాణ్యతను ఎందుకు పర్యవేక్షించలేదని జంపన్న ప్రశ్నించారు. నాసిరకం నిర్మానాలతో ఆరేళ్ల పిల్లాడు తగిలితేనే కూలిపోయే రాతి దిమ్మలా ఇవి? ఇవేనా మీరు కట్టిన వందేళ్ల కట్టడాలు? అంటూ ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం దోపిడిలో మేడారం జాతర బలి అని టెండర్లలో 5 శాతం అదనపు లబ్ది పొందేందుకు చూస్తున్న ప్రభుత్వం, పనుల నాణ్యతను కాంట్రాక్టర్ల దయాదాక్షిణ్యాలకు వదిలేసిందని ప్రజల ప్రాణాల కంటే మంత్రులకు కమిషన్లే ముఖ్యమయ్యాయని జంపన్న విమర్శించారు. భూక్య జంపన్న మేడారం పనులపైన డిమాండ్లు చేశారు. మేడారం పనుల్లో జరిగిన అవినీతిపై తక్షణమే సిట్ ఏర్పాటు చేసి నాసిరకం పనులపైనా నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించి కాంట్రాక్టర్లతో చేతులు కలిపిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణలో విఫలమైన సంబంధిత మంత్రులు ఈ ఘటనకు నైతిక బాధ్యత వహించి సమాధానం చెప్పాలని, చరిత్ర పేరుతో చిల్లర రాజకీయాలు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే చూస్తే ఊరుకోమని భూక్య జంపన్న హెచ్చరించారు. పసివాడి కాలు విరిగిన ఘటనపై ప్రభుత్వం మౌనం వీడి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలమే బుద్ధి చెబుతుందని, ప్రభుత్వం తన పని తాను చేసుకుపోతుందని, ప్రజలు మొత్తుకున్నా పట్టించుకోదని అన్నారు. తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవాలు, కోట్లాది మది నమ్మకానికి నిలువుటద్దం మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెలు కానీ, నేడు ఆ పవిత్ర స్థలం కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి, అధికారుల అసమర్థతకు సాక్ష్యంగా నిలుస్తోంది. వందేళ్ల చరిత్ర అని ఊదరగొట్టిన రాతి కట్టడాలు, కనీసం వంద రోజులు కూడా గడవకముందే కూలిపోయి ఒక చిన్నారి కాలు విరగొట్టాయంటే ఈ ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలంటే ఎంత చులకన భావమే అర్థం అవుతుందని చెప్పారు. మేడారం జాతర పనుల్లో జరిగిన అవినీతి, పసిబాలుడికి జరిగిన ప్రమాదంపై భూక్య జంపన్న కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు, కాంట్రాక్టర్ల తీరును తీవ్రంగా ఖండించారు.

## వెజిటెబుల్ మినీకిట్ల పంపిణీ

**ప్రజాపక్షం/ములుగు:**జిల్లాలో కూరగాయల సాగును విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. రైతులకు అదనపు ఆదాయం కల్పించడానికి కూరగాయల విత్తనాలను ఉచితంగా రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా ఉద్యాన అధికారి డి సంజీవరావు గురువారం తెలిపారు. ఆసక్తి గల కూరగాయల రైతులకు రూ.500విలువ గల ఐదు రకాల కూరగాయల విత్తనాలతో కూడిన వెజిటెబుల్ కిట్స్‌ను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అతి తక్కువ పెట్టుబడి, తక్కువ విస్తీర్ణంలో రైతులకు అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. స్థానిక అవసరాలకు సరిపడే కూరగాయల సాగు చేయడం ద్వారా ఇతర ప్రాంతాల నుండి ఎక్కువ ధరలతో కొనకుండా మన ప్రాంతంలో 625 ఎకరాల్లో సాగు చేయాలని 1250 వెజిటబుల్ కిట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఒక్క మిని కిట్‌లో టమోట, మిర్చి, బెండ, గోరుచిక్కుడు, పాలకూర రకాలను 20గుంటలకు సరిపడే విత్తనాలను అందించడం జరుగుతుంది. ఈ కూరగాయల సాగుపై ఆసక్తి గల రైతులు తమ భూమి పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, రైతు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో సమీప ఉద్యా అధికారి ములుగు కార్యాలయం సంప్రదించాలని, వివరాలకే 7780132284, 7702383263 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## జామ మాస్జిద్ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ములుగు:**మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు ములుగు జామ మస్జిద్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా అబ్దుల్ రబ్, వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ హాఫీజ్ బాబా, సెక్రటరీ అఫ్రోజ్, జాయింట్ సెక్రటరీ షర్ఫుద్దీన్, ట్రెజరర్ హాజీ పాషాని ఎన్నుకున్నారు. మసీదు అనేది కేవలం ప్రార్థన స్థలం మాత్రమే కాదని, అది మన సమాజానికి ఐక్యతను, శాంతిని, సహనాన్ని సోదరభావాన్ని పెంపొందించే పవిత్ర కేంద్రమని, ఇక్కడ మనం భక్తితో నమాజ్ చేయడమే కాకుండా పరస్పర గౌరవం, సేవాభావం, నైతిక విలువలను కూడా నేర్చుకుంటామన్నారు. కొత్త కమిటీ సభ్యులు మసీదు అభివృద్ధికి కృషి చేస్తూ, సమాజంలో మంచి మార్పులను తీసుకురావాలని ఆకాంక్షించారు. అందరం కలిసి మసీదు పవిత్రతను కాపాడుతూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు.

## శాశ్వత పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యం



**ప్రజాపక్షం/ములుగు:**శాశ్వత పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యమని జాకారం ఉప సర్పంచ్ బొట్ల కార్తీక్ అన్నారు. ఇటీవల కాలంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్షలో జాకారం ప్రభుత్వ పాఠశాల నుండి జెట్టి అనుష్మాన్ మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో సీటు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా జాకారం ఉప సర్పంచ్ బొట్ల కార్తీక్ అనుష్మాన్‌కు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి కార్తీక్ మాట్లాడుతూ చదువుతోనే శాశ్వత పేదరిక నిర్మూలన సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొమ్ము రాజు వెంకటేశ్వర్లు, హెడ్ మాస్టర్ సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 29న రెండు జిల్లాల చెస్ పోటీలు

### గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వేముల పల్లి సుబ్బారావు

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఈనెల 29న రెండు జిల్లాల స్థాయి చెస్ పోటీలు భద్రాద్రి కొత్తగూడెంలోని గీతాంజలి పబ్లిక్ స్కూల్ నందు ఈనెల 29వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ జిల్లాల స్థాయి చెస్ పోటీలు లో నిర్వహించినట్లు గీతాంజలి స్కూల్ చైర్మన్ డాక్టర్ వేముల పల్లి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్స్ ను అందించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా 15 బాలికలకు 15 బాలురకు, అందులో అండర్ 15, అండర్ 12, అండర్ 9 విభాగంలో వారికి బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పోటీలు స్విస్ లీగ్ పద్ధతిలో జరుగుతాయని, ఇంటర్నేషనల్ చెస్ ప్లేయర్ సిహెచ్ గోపికృష్ణతెలిపారు. పేర్లు నమోదుచేసుకునే వారు 9440162749, 9182 225 496 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు మధ్యాహ్నం భోజనం కల్పిస్తామన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు తమ ఓన్ చెస్ బోర్డ్స్ ను తమ వెంట తీసుకురాగలరని, ఆదివారం ఉదయం 9 గంటల లోపు గీతాంజలి పబ్లిక్ స్కూల్ గౌతమ్ నగర్ కొత్తగూడెం రావాల్సిందిగా కోరారు. ఈ పోటీలలో ఓడిపోయిన గెలిచిన ప్రతి ఒక్కరు 5 రౌండ్లు ఆడవలసిందిగాచెస్‌కోచ్‌సిహెచ్ బిశ్వజిత్ కృష్ణ తెలిపా రు.

## చేనేత ఐక్య వేదిక మీడియా రాష్ట్ర సెక్రటరీగా లింగమూర్తి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** తెలంగాణ చేనేత ఐక్య వేదిక మీడియా రాష్ట్ర సెక్రటరీగా నర్సంపేటకు చెందిన రాంపెల్లి లింగమూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు రాపోలు వీరమోహన్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి రఘు చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా రాపోలు వీరమోహన్ లింగమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు. పద్మశాలీల శ్రేయస్సు కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం లింగమూర్తి మాట్లాడుతూ తనకు భాధ్యతలు అప్పగించిన ఐక్య వేదిక పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. మీడియా రాష్ట్ర సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన లింగమూర్తి, తనపై ఉంచిన నమ్మకం బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచిందని, పద్మశాలీల అభ్యున్నతికి పాటుపడతానని ఈసందర్భంగా సూచించారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట:** ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్‌లను విడుదల చేయాలని, విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పెండింగ్ నిధులను విడుదల చేయాలని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ)ఆధ్వర్యంలో గురువారం జరిగిన కళాశాలల బంద్ జయప్రదం చేయాలని నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల బంద్ భాగంగా విద్యార్థులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్షిప్ విడుదల చేస్తామని హామీ ఇచ్చిందని, ప్రతి సంవత్సరం రెగ్యులర్ గా రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఇస్తామని చెప్పి, విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఆ మేరకు ఎన్నికల మేనిఫెస్టోలో కూడా చేర్చింది. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తుంది అయినా నేటికి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ విడుదల చేయడం లేదన్నారు. దాదాపు పదివేల కోట్ల స్కాలర్‌షిప్ రియంబర్‌మెంట్ పేద విద్యార్థులకు ఇవ్వవలసి ఉందన్నారు. ఇప్పటివరకు పెట్టిన బడ్జెట్ లలో విద్యారంగానికి అతి స్వల్ప నిధులు కేటాయించిందని, ఇటివలే




మార్చి 20వ తారీఖున రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ లో కూడా కేవలం విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 8.2శాతం నిధులు మాత్రమే కేటాయించిందన్నారు. నిధుల లేమితో విద్యార్థులకు సకాలంలో ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ రావడం లేదన్నారు. దీంతో ప్రభుత్వ విద్యా సంస్థలన్నీ సమస్యల వలయంలో చిక్కుకుంటున్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్స్‌ను విడుదల చేయాలని, విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఇవ్వవలసిన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు చంద్రబోస్, ఉషా కిరణ్, సందీప్, శ్రీకాంత్, అనిల్ షఫీ నా, పూజ, అభినయ, అఖిల, తదితరులు పాల్గొన్నారు.

## అన్నారంను స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**ప్రజాపక్షం/కేసముద్రం:**కేసముద్రం మండలంలోని అన్నారం గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని గ్రామ సర్పంచ్ బండి పృథ్వీరాజ్ అన్నారు. గురువారం గ్రామంలోని సైడ్ కాల్వలలో నిండిపోయిన మట్టిని గ్రామ పంచాయతి సిబ్బందిచే దగ్గరుండి తీయిస్తూ శుభ్రం చేయిస్తున్నారు. గ్రామంలో కొన్ని సైడ్ కాల్వల నిర్మాణంలో నాణ్యత లేకపోవడంతో కూలి పోయాయని, మరికొన్ని శుభ్ర చేయకపోవడంతో పూర్తిగా చెత్త చెదారంతో నిండిపోయాయని తెలిపారు. కూలి పోయిన వాటి నిర్మాణం చేపడుతున్నామని సర్పంచ్ తెలిపారు. గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడంలో గ్రామస్తులు కూడా సహకరించాలని గ్రామ ప్రజలను కోరారు. ఎవరికీ వారు తమ పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.

## క్యాంపస్ ప్లేస్‌మెట్ డెవ్‌లో సత్తా చాటిన బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు



**ప్రజాపక్షం/నర్సంపేట:** బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో ఫక్స్‌కన్, టిసిఎస్(టాటా ఎలక్ట్రోనిక్స్) సంయుక్తంగా నిర్వహించిన క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ లో కళాశాల వివిధ గ్రూపుల్లో ఫైనల్ ఇయర్ చదువుతున్న 70 మంది విద్యార్థినిలు తమ ప్రతిభా పాటవాలతో వివిధ రౌండ్స్‌లో సత్తా చాటి ఉద్యోగాలను పొందారని కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రామ్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో గత కొన్ని సంవత్సరాలుగా డిగ్రీ విద్యతోపాటు విద్యార్థులకు ఉద్యోగం పొందడానికి కావలసిన నైపుణ్యాల కోసం ప్రత్యేక క్లాసులు తీసుకోవడం జరుగుతుందన్నారు. వివిధ కంపెనీలను సంప్రదించి కళాశాలకు రప్పించి ఉద్యోగ కల్పనలో విశేషంగా కృషి చేస్తున్న కళాశాల ప్లేస్‌మెంట్ విభాగాన్ని ఆయన కొనియాడారు. అనంతరం ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రామయ్యకు పసిడి పాదుకలు

**ప్రజాపక్షం/నర్సంపేట:** శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకుని వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన సూక్ష్మ కళాకారుడు జాతీయ అవా ర్డు గ్రహీత శ్రీరామోజు జయకుమార్ శ్రీరామునిపై ఉన్న తన భక్తిని చాటుకుంటూ 8 మిల్లీమీటర్ల వెడల్పు, 7మిల్లీ మీటర్ల ఎత్తులో 40 మిల్లీ గ్రాముల తూకంలో సూక్ష్మ పసిడి పాదుకలను తయారు చేశాడు. రామయ్యకు చేసితీని పసిడి పాదుకలు అంటూ సీతమ్మకు విన్నవించాడు. రాముని పాలనకు ప్రతీకగా పవిత్రమైన స్వర్ణ పాదుకలను తయారుచేశారు. ఈసందర్భంగా జయకుమార్ మాట్లాడుతూ పశ్చిమాసియలో నెలకొన్న యుద్ధ ప్రభావం వలన ప్రపంచం అల్లకల్లోలంగామారుతుందని అందుకే ప్రపంచం శాంతి నెలకొనాలని ఆజానకిరామున్ని ప్రార్థిస్తూనన్నారు.

## వైద్యుల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్

ప్రజాపక్షం/గజ్వేల్ : గ్రామీణ ప్రాంత రోగులు వైద్యుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్ స్పష్టం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రువారం వర్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైద్య సిబ్బంది స్థానికంగా ఉండి సేవలందిస్తుండగా, ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించేందుకు వివిధ రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ మేరీ మీనా కుమారి, వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కిరణ్, రవీందర్ రెడ్డి, సర్పంచ్ జయభారతి, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/శివ్వంపేట : మండల పరిధిలోని లింగోజిగూడ గ్రామానికి చెందిన దొంతి మల్లేష్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా అతని కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. సర్పంచ్ అమృతశోక్‌గౌడ్, నాయకులు అరవింద్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షులు రాజు, మొలుగు నర్సింలు, రాయిని పొందు, దొంతి లక్ష్మీ నారాయణ, చెన్నపురం నర్సింలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీగురుపీఠంలో జెండా ఆవిష్కరణ

### హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్

ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలం గూడురు గ్రామ శివారులోని శ్రీగురుపీఠంలోని షిరిడిసాయి దేవాలయం గోపురంపై శుక్రవారం శ్రీరామనవమి సందర్భంగా పతాక ఆవిష్కరణ జరుపుకునే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని ప్రముఖ హైకోర్టు న్యాయవాది, శ్రీగురుపీఠం ట్రస్టు చైర్మన్ శివకుమార్‌గౌడ్ గురువారం తెలిపారు. 1911 లో శ్రీరామనవమి ఉత్సవం మొట్టమొదటిసారిగా షిరిడిలో జరుపుకున్నారని, ఈ ఉత్సవం చేయాలన్న సంకల్పం షిరిడి ప్రజలకు కలిగిందని తెలిపారు. శ్రీరామనవమి సందర్భంగా గూడురులోని శ్రీగురుపీఠంలో శ్రీషిరిడిసాయి బాబా సాయిభజనలతో ఊరేగింపుగా వెళ్లి బాబా దేవాలయం ప్రతిష్ఠించడం జరుగుతుందని, ఈ పవిత్రమైన పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తరలించాలని కోరారు.

## నాచగిరి ఆలయ హుండీ లెక్కింపు

### రూ. 28 లక్షల 73 వేల ఆదాయం

ప్రజాపక్షం/గజ్వేల్ : ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ ఆలయ హుండీ గురువారం లెక్కించగా, రూ 28 లక్షల 73 వేల ఆదాయం సమకూరింది. ఈ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి వెచ్చించనున్నట్లు చైర్మన్ రవీందర్ గుప్త, కార్యనిర్వహణ అధికారి బెల్లంకొండ రంగాచారి స్పష్టం చేశారు. పర్యవేక్షణ అధికారిగా బొంతపల్లి ఆలయ కార్యనిర్వహణ అధికారి ఉప్పల శశిధర్ గుప్త వ్యవహరించగా, పాలక మండలి సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్, చందా నాగరాజు గుప్త, గాలి కిష్టయ్య , కర్రె పద్మ వెంకటేష్, నాయకం శ్రీనివాస్, ఉషా రాజశేఖర శర్మ, జక్కయ్యగారి శేఖర్ గుప్తా, జక్కన్నగారి సురేందర్ రెడ్డి, సిబ్బంది సుధాకర్, నరేందర్, నర్సింలు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర అత్యంత కీలకం

### గజ్వేల్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ నర్సింలు



ప్రజాపక్షం / గజ్వేల్ : నేర నియంత్రణ, సాక్ష్యాల సేకరణ, భద్రతలో సిసి కెమెరాల పాత్ర అత్యంత కీలకమని గజ్వేల్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ నర్సింలు స్పష్టం చేశారు. గురువారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, పిడిచెడ్ సర్పంచ్ పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి సహకారంతో గ్రామంలో 12 సిసి కెమెరాలు ఏర్పాటు చేయగా, ఎసిపి నర్సింలు వాటిని ప్రారంభించి మాట్లాడారు. ఒక్క సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానం కాగా, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంటుందని పేర్కొన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటుతో గ్రామాల భద్రత మరింత పటిష్టం కానుండగా, దొంగతనాలు, గొడవలు, అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అసాంఘిక శక్తుల సమాచారం వెంటనే చేరుతుందని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎన్నో రకాలు, ఎంతో ప్రయోజనం ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకొని నేర రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకుందామని చెప్పారు. ముఖ్యంగా నిందితులను శిక్షించడానికి సీసీ ఫుటేజీ ఎంతో అవసరమవుతుందని, దర్యాప్తులో పోలీసులకు పక్కా సమాచారం చేరుతున్న దృష్ట్యా వ్యాపార, వాణిజ్య సముదాయల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అయితే గ్రామాల అభివృద్ధిలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, సామాజిక బాధ్యతగా గుర్తించి ప్రజలతో తాము కూడా మమేకమై పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి, సీఐ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం

### గజ్వేల్ డివిజన్ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ కుమార్



ప్రజాపక్షం/గజ్వేల్ : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనకు పిలుపునిచ్చిన విద్యార్థి సంఘ నేతలను ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని గజ్వేల్ డివిజన్ కార్యదర్శి కోనేరు ప్రవీణ్ కుమార్ విమర్శించారు. గురువారం వారు మీడియాతో మాట్లాడారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీకి ఎస్ఎఫ్ఐ పిలుపు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ప్రశ్నిస్తే అరెస్టులనే ప్రభుత్వ వైఖరిని మార్చుకోవాలని, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అయితే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని చలో అసెంబ్లీ పిలుపునివ్వగా, నాయకులపై నిర్బంధం ప్రయోగించి ఎక్కడికక్కడ అరెస్టు చేయించిందని విమర్శించారు. ముఖ్యంగా ప్రశ్నించే గొంతులను నొక్కి వేయాలని, నిర్బంధం ప్రయోగించిన ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. పద్ధతి మార్చుకోకుంటే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నేతలు నందిని, భవ్య, శృతి, అఖిల, నాయకులు నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### బడ్జెట్ కేవలం అంకెలకు మాత్రమే పరిమితం

### ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



ప్రజాపక్షం/గజ్వేల్ : ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. గురువారం గజ్వేల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ పేరిట తెలంగాణ రాష్ట్ర ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేసినట్లు పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, బిసి బంధు ఏమైందని నిలదీశారు. 845 రోజుల రేవంత్ రెడ్డి పాలనలో అభివృద్ధి, సంక్షేమం శూన్యమని అన్నారు. కాంగ్రెస్ 3 బడ్జెట్లు ప్రవేశపెట్టినా ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదని, కొత్త నిర్మాణం చేసింది లేదని, ప్రజల నెత్తిమీద రూ 3.47 లక్షల కోట్ల అప్పు పెట్టినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్, రైతులకు రైతుబంధు రూ 15వేలు ఎకరాకు, మహిళలకు రూ 2500 , తులం బంగారం, వృద్ధులు, ఒంటరి మహిళలకు రూ.4 వేల పెన్షన్, విద్యార్థినిలకు స్కూటీ తదితర ఏమయ్యాయని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వ సంపద సృష్టిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసిందని చెప్పారు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంజెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు, మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మాజీ వైస్ చైర్మన్ జాకియోద్దీన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, నేతలు మామిడి శ్రీధర్, స్వప్న సురేష్, మమత పోచయ్య, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం, సెల్‌ఫోన్, అతివేగంతోనే ప్రమాదాలు

### పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్

ప్రజాపక్షం/పాపన్నపేట : రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరేవ్ అ లీవ్ కార్యక్రమం లో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ లలో ప్రజలకు ప్రమాదాల నివారణకు తమ వంతు గా ప్రజలకు రోడ్డు భద్రత, నియమాలు, నిబంధనల పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు ఎంతో ప్రాధాన్యత నిచ్చి అరైవ్ అలైవ్ కార్యక్రమం తో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలన్న తలంపుతో చేపట్టిన వారోత్సవాల్లో భాగంగా మెదక్ ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు గురువారం ప్రజా ప్రతినిధులను సైతం అవగాహన సదస్సులో భాగస్వాములుగా చేయాలన్న తలంపుతో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణ కవచంల ఉంటుందని అందువల్ల ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తోపాటు సీటు బెల్టు ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటుబెల్టు ఉపయోగించకపోవడం వల్ల జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## కనుల పండువగా వెంకటేశ్వర కళ్యాణోత్సవం

ప్రజాపక్షం/పాపన్నపేట : మండల కేంద్రమైన పాపన్నపేటలో భూదేవి లక్ష్మి సహిత శ్రీ వెంకటేశ్వర కళ్యాణోత్సవం గురువారం నాడు కనుల పండుగగా జరిగింది. శ్రీ వెంకటేశ్వర ఆలయ ధ్వజ రోహణ ప్రతిష్ఠ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా పాపన్నపేట సంస్థాన్ కోటలోని వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో వివిధ పూజలతో పాటు కళ్యాణోత్సవం నిర్వహించారు. వేద పండితులు విశ్వనాథ్ శర్మ, నవీన్ శర్మ ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం నిర్వహించగా స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, మాజీ సొసైటీ డైరెక్టర్ గజ్జవాడ రాజేశ్వర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు కొవ్వూరి రామ కృష్ణ దంపతులు పూజలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ , అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బాలలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం నిషేధం

### మెదక్ జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు

ప్రజాపక్షం/ మెదక్ : డబ్బాలు, ప్లాస్టిక్ కంటైనర్లు వాటర్ బాటిళ్లలో పెట్రోల్, డీజిల్‌ను పోయడాన్ని మెదక్ జిల్లాలో పూర్తిగా నిషేధించాలని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంధనాన్ని డబ్బాలలో నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం అధికంగా ఉంటుందని హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఎవరూ కూడా పెట్రోల్, డీజిల్‌ను ఇంట్లో లేదా ఇతర ప్రదేశాల్లో డబ్బాలలో నిల్వ చేయడం వల్ల లీకేజీలు, అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు చట్టపరమైన సమస్యలకు దారితీసే అవకాశముందన్నారు. అదేవిధంగా పెట్రోల్ బంక్ డీలర్లకు స్పష్టమైన సూచనలు జారీ చేస్తూ, తమ బంక్ ప్రాంగణంలో "డబ్బాలలో పెట్రోల్ డిజిల్ పోయడం నిషేధం" అనే బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## లైంగికదాడి కేసులో నిందితుడికి ఇరవై ఏళ్ళు జైలు శిక్ష

### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస రావు

ప్రజాపక్షం/మెదక్ : మహిళలు, చిన్నారులపై లైంగిక దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాసరావు తెలిపారు. తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో నిందితుడిని కోర్టు దోషిగా తేల్చి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించినట్లు వెల్లడించారు. తూప్రాన్ పీఎస్ పరిధిలోని జండపల్లి గ్రామానికి చెందిన సోమగారి భాస్కర్ (27) బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఫిర్యాదు అందడంతో అప్పటి ఎస్ఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తు అధికారి సీఐ శ్రీధర్ సమగ్రంగా విచారణ జరిపి సాక్ష్యాధారాలను సేకరించి, పక్కా ఆధారాలతో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయమూర్తి ఆర్ ఎం సుభావల్లి నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. లక్ష జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జరిమానా మొత్తాన్ని బాధితురాలికి పరిహారంగా చెల్లించాలని కోర్టు ఆదేశించిదన్నారు. కేసు విజయవంతంగా నడిపించడంలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం బాలయ్య, భరోసా లీగల్ ఆఫీసర్ అడ్వకేట్ కే శ్వేత కీలక పాత్ర పోషించారు. తూప్రాన్ ఎస్ఐ గంగరాజు, జిల్లా లైజనింగ్ ఆఫీసర్ విఠల్, పీసీలు కృష్ణ, సీడీఓ నాగరాజు తదితరులు సమన్వయం చేశారు. ఇలాంటి కేసుల్లో వేగంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## కరాటేలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లా కేంద్రం లోని తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థులు కరాటేలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. రెసిడెన్షియల్ స్కూల్‌లో కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థులు 60 మంది విద్యార్థులు బ్లూ బెల్ట్స్ సాధించారు. వీరు గత సంవత్సరం నుండి స్థానిక పాఠశాలలో కరాటేలో శిక్షణ పొందుతున్నారు. కరాటే లో బెల్టులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ తారాసింగ్ చేతులమీదుగా గురువారం సర్టిఫికెట్స్ ప్రదానం చేయడం జరిగింది. కరాటే ఎగ్జామ్స్‌కు ఎగ్జామినర్ గా నగేష్ మాస్టర్ వ్యవహరించగా అసిస్టెంట్ ఎగ్జామినర్‌గా నాగేంద్ర వ్యవహరించారు. లేటెస్ట్ గా బెల్ట్స్ సాధించిన విద్యార్థులకు నగేష్ మాస్టర్ చేతుల మీదుగా బెల్ట్స్ ప్రదానం చేశారు.



## విద్యుత్ సంస్థలో సమ్మె సైరన్

**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ( టీవీఏఈ,జెఏసి) తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె సైరన్ మోగింది. గురువారం పటాన్చెరు డివిజన్ కార్యాలయం ఎదుట రాష్ట్ర విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆర్టిజన్ కార్మికులకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఏపిఎస్బీబి రూల్స్ వర్తింపచేయాలని సమాన పనికి సమాన వేతనం అందజేయాలని ఆర్జిజన్ కార్మికులను విద్యార్హత ను బట్టి కన్వర్షన్ చేయాలని మీటర్ రీడింగ్ వర్కర్లను పోల్ టు పోల్ వర్కర్లను ఎప్ఓసి వర్కర్లను కూడా విద్యుత్ సంస్థలను విలీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని పటాన్చెరు డివిజన్ విద్యుత్ కార్మికుల జేఏసి అధ్యక్షులు భూపాల్‌రెడ్డి పర్వయ్య కార్యదర్శి రఘు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికుల గోపిసాయిగౌడ్, శ్రీకాంత్, శ్రీశైలం, విష్ణు, సర్వేశ్ సుదాకర్, రమేష్, శివ రవీందర్, లక్ష్మి బాయి , పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో హైడ్రా కొరడా

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** పటాన్‌చెరు నియోజకవర్గం మండలం పాటీ గ్రామంలోని ఆనంద్‌నగర్ కాలనీలో అనుమతి లేని ప్రహరి గోడలను ,షెడ్లను హైడ్రా మండల రెవెన్యూ అధికారుల యంత్రాంగం కూల్చివేసారు. పాటి గ్రామం సర్వే నెంబర్ 185, 186, 187, 239, 243, 245,246,247 నుంచి 250 లలో గల ప్లాట్లు కొనుగోలు చేసిన బాదితుల పిర్యాదు మేరకు బుదవారం భూమిని హైడ్రా కమీషనర్ రంగనాథ్ పరిశీలించారు. పాట్ల ఓనర్లకు న్యాయం చేస్తామని హైడ్రా కమిషనర్ ఏవి రంఘనాత్ ఇచ్చిన భరోసా మేరకు భారీ పోలీసు బందోబస్తు మద్య కూల్చి వేత్త చేపట్టిన అదికార యంత్రాంగం నర్సింగ్ యాదవ్ 186 సర్వే నెంబర్ లో అనిన డాక్యుమెంట్స్ ఉన్న అనవసరంగా కూల్చివేశారని వాపోయారు. హైడ్రా అదికారితే అడిగితే డాక్యుమెంట్లు అన్ని చూపించిన తరువాత మీ సర్వే నంబర్ 186 లో 30 గుంటల భూమి తెలియకుండా గులగోట్టారని బదులిచ్చారు.

## పరిశ్రమల స్థాపనకు అనుమతులు వేగవంతంగా జారీచేయాలి

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాఫక్షం/ సంగారెడ్డి :** సంగారెడ్డి లోని కలెక్టరేట్ మినీ సమావేశమందిరంలో జిల్లా ఇండస్ట్రీ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా పరిశ్రమల ప్రోత్సాహకాలు తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా చర్చించారు. టీజీ ఐ పాస్ అనుమతులు క్లియరెన్సులు వివిధ ప్రోత్సాహకాల మంజూరు శాఖల అనుమతుల పరిశీలన పెండింగ్ దరఖాస్తుల వివరాలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీజీఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులను నిర్ణేత గడువులో పరిష్కరించడంతో పాటు పెండింగ్ కేసులను ప్రాధాన్యంగా తీసుకున త్వరిత గతిన క్లియర్ చేయాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటుకు పెటుబడిదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా నిర్ణీత సమయంలో అనుమతుల ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు. వివిధ శాఖల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై చర్చించారు.పరిశ్రమలకు సంబందించిన కోల్ (బొగ్గు) ఇథినాల్ ముడి పదార్థాల కేటాయింపును కూడా ఈ సందర్భంగా ఆమోదించారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ టీప్రైడ్ నాలుగు సబ్సిడీ దరఖాస్తులు హెచ్ఎండిఏ ఐదు దరఖాస్తులు ,రెవెన్యూ శాఖ రెండు దరఖాస్తులు ప్యాక్టరీల శాఖ ఒక దరఖాస్తు కాలుష్య నియంత్రణ మండలి నాలుగు దరఖాస్తులు టజీఐఐసి పటాన్‌చెరు మూడు దరఖాస్తులు ,పంచాయతీరాజ్ శాఖకు ఒక దరఖాస్తును ఆమోదించబడ్డాయని తెలిపారు.

## పెట్రోల్ కొరత లేదు, వదంతులు నమ్మొద్దు

### జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్

**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** పెట్రోల్ ,డిజిల్ కొరత ఉన్నట్లు సోషల్ మీడియా ఇతర మార్గాల ద్వారా వదంతులు ప్రచారం అవుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ జిల్లాలో ఎటువంటి ఇందన కొరత లేదని పెట్రోల్ డిజిల్ సరపరా సాదారణంగా కొనసాగుతుందన్నారు. ప్రజలు వదంతులను నమ్మి అనవసరంగా ఆందోళన చెందవద్దనిఅవసరానికి మించి ఇందనాన్ని కొనుగోలు చేయడం లేదా నిల్వ చేయడం చేయవద్దని సూచించారు. ఇలాంటి చర్యలు ఇతరులకు ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందని తెలిపారు. సామాజిక మాద్యమాల్లో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని అట్టి వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా ఇందనాన్ని అక్రమంగా నిల్వ చేసే వారిపై కూడ చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఎటువంటి అనుమానాస్పద సమాచారాన్ని గమనించినట్లైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు పోలీస్ కంట్రోల్ నెంబర్ 8712656739 కు ప్రచారం అందించాలని తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియాలో పార్వర్డ్ చేయకూడదని సూచించారు. బాద్యతాయుతంగా ప్రవర్తించి సమాజంలో శాంతి భద్రతలను కాపాడడంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## నల్ల పోచమ్మ అమ్మవారి హుండీ ఆదాయం నాలుగు లక్షల, 42వేల పన్నెండు రూపాయలు

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల పరిధిలో నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం హుండీ ఆదాయం రూ.4 లక్షల, 42 వేల, 12 రూపాయలు వచ్చినట్లు ఈఓ రంగారావు తెలిపారు. ఈ సందర్భంగా ఈవో రంగారావు విలేకరులతో మాట్లాడుతూ, ఆలయం వద్ద గురువారం కుచన్ పల్లి కూచాద్రి వెంకటేశ్వర స్వామి దేవస్థానము కార్యనిర్వహణ అధికారి వెంకట యోగి శ్రీనివాస్, ఈవో రంగారావు ఆధ్వర్యంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం 75 రోజులకు సంబంధించి లెక్కింపులో అధికారులు, పోలీస్ సిబ్బంది, శ్రీ లలిత సేవా ట్రస్ట్ సిరిసిల్ల, భక్తుల సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించాగా. రూ.4 లక్షల, 42 వేల, 12 రూపాయలు ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఆదాయాన్ని దేవాదయ శాఖ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధనలక్ష్మి శేఖర్, ఉప సర్పంచ్ మధుసూదన్ గౌడ్, కుచన్ పల్లి కూచాద్రి వెంకటేశ్వర స్వామి దేవస్థానము ఈవో శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ప్రభాకర్ చారి, బాల్రాజ్, పోలీస్ సిబ్బంది ప్రవీణ్, శోభారాణి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్‌లు చల్లా మల్లేశం, సాయ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది రాజు, అశోక్ గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలి

### దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాలక అనిల్ కుమార్




**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా ఉండదు అంటూ తాజాగా వెలువడించిన సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలని ఈ తీర్పు పూర్తిగా రాజ్యాంగ స్పూర్తిక అనుకూలంగా లేదన్నారు. ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని అర్టికల్ 15,అర్టికల్ 25లపే నేరుగా ఉల్లంఘిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. దళిత హక్కుల పోరాట సమితి ( డిహెచ్‌పిస్ సంగారెడ్డి జిల్లా సమావేశం గడ్డం కిరణ్ కుమర్ అధ్యక్షతను స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో గురువారం రోజున జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పై కూడా న్యాయ స్థానాల ద్వారా మైనార్టీల పై కక్ష తీర్చుకుంటుందని చెప్పారు. అర్టికల్ 15 ప్రకారం మతం, కులం ఆదారంగా వివక్ష చూపరాదని రాజ్యాంగం స్పష్టంగా చెబుతుందని అలాగే ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్చను హామీ ఇస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి మత మార్పిడి చేసుకున్న కారణంగా అతనికి లబించే సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ సూర్తిని విస్మరిస్తుందన్నారు. మత స్వేచ్చను ఆద్యాత్మికం అయితే కులం సామాజిక సమస్య అన్నారు కుల హక్కులతో అనుసందానం చేయడం సరైన పద్దతి కాదని ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం తప్పని సరిగా ఈ తీర్పును పునర్విచారణ కోరుతూ సుప్రీం కోర్టులో అప్పిలు దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

అణగారిన వర్గాల హక్కులను కాపాడటం కేంద్ర ప్రభుత్వ బాద్యత అన్నారు. కేంద్రం మౌనం వహించకూడదని క్రైస్తవం ,ఇస్లాం, బౌద్ధం, వంటి మతాలకు మారినప్పటికి షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు సామాజికంగా ఎదుర్కొనే కుల వివక్ష పూర్తిగా తగ్గిపోలేదని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఎంఏ రెహెమాన్ పాల్గొన్నారు.

## జిల్లాలో ఇందన కొరత లేదు.. వదంతులు నమ్మొద్దు

### అడిషనల్ కలెక్టర్ మాధురి



**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** జిల్లాలో పెట్రోల్ ,డిజిల్ ఎల్‌పిజీ వంట గ్యాస్ ఏలాంటి కొరత లేదని అడిషనల్ కలెక్టర్ మాదురి స్పష్టం చేశారు. ప్రజలు ఏలాంటి అందోళన చెందకుండా వదంతులను నమ్మవద్దని ఆమె కోరారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్ లో పౌర సరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పెట్రోల్ ,డీజిల్ ,ఎల్‌పిజి వంటగ్యాస్ నిల్వలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇందన నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని పెట్రోల్ బంక్‌లు , గ్యాస్ ఏజెన్సిలకు సరఫరాలు యథావిదిగా కొనసాగుతున్నాయని అన్నారు. ఇటీవల పెట్రోల్ బంక్‌ల వద్ద కనిపిస్తున్న క్యూలను చూసి కొరత ఉందనే తప్పుడు ప్రచారం జరుగుతొందని ప్రజలు అలాంటి వదంతులను నమ్మకూడదని సూచించారు. అవసరం లేకుండా ముందస్తుగా నిల్వ చేసుకోవడం వల్లే డిమాండ్ ఒక్కసారిగా పెరుగుతొందని పేర్కొన్నారు. జిల్లాలో సాదారణంగా రోజులకు సుమారు 10 వే ఎల్‌పిజి సిలిండర్లు బుకింగ్స్ ఉండగా వదంతుల ప్రభావంతో అది 16 వేల వరకు పెరిగిందని తెలిపారు. అయినప్పటికి సరపరాలో ఏలాంటి అంతరాయ లేదని రెగ్యులర్ కోట యాథావిధిగా అందుతోందని స్పష్టం చేశారు. పెట్రోల్, డీజిల్ కంటైనర్లు డబ్బాలలో తీసుకెళ్లడం చట్టవ్యతిరేకమే కాకుండా ప్రమాదకరమని హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీలు డీలర్ల కార్యకలాపాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నరని ,కృతమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లై అంబదాస్ ఏఎస్‌వో రాజేశ్వర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రమేశ్‌బాబు

### ప్రధానకార్యదర్శిగా సదానందం ఎన్నిక

**ప్రజాపక్షం/సిద్దిపేట :** సిద్దిపేట బార్ అసోసియేషన ఎన్నికలు గురువారం ఉత్కంఠభరితంగా జరిగాయి. సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రమేశ్‌బాబు కత్తురుపల్లి సమీప ప్రత్యర్థి సిహెచ్ జనార్దన్‌రెడ్డిపై 10 ఓట్లతో విజయం సాధించారు. ఉపాధ్యక్షురాలిగా అరుణ 103 ఓట్లతో ఎన్నికైనారు. ప్రధాన కార్యదర్శిగా వి.సదానందం ఎన్నికైనారు. క్రీడకార్యదర్శిగా లక్ష్మి నారయణ 151 ఓట్లతో గెలుపొందారు.మహిళ ప్రతినిధిగా నాగపూజ 134 ఓట్లు సాధించి విజయం సాధించారు. కార్యవర్గ సభ్యులుగా కార్తిక. ఫణికిశోర్ 174, రాజం 149, రాజేశ్ 162, రాముల 129 ఓట్లతో విజయం సాధించారు. విజయం సాధించిన న్యాయవాదులను సహచర న్యాయవాదులు అభినందించారు. రమేశ్ బాబు మాట్లాడుతూ సిద్దిపేట బార్ అసోసియేషన్ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ఎన్నికల అధికారిగా మల్లికార్జునరాజు, సహాయ ఎన్నికల అధికారులుగా పూర్ణ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్,చంద్రశేఖర్‌లు వ్యవహరించారు.

## సంబంధం లేని ఆరెస్టులు చేస్తే సహించేది లేదు :రాజ్‌కుమార్

**ప్రజాపక్షం/హుస్నాబాద్ :** సంబంధం లేని అక్రమ ఆరెస్టులు చేస్తే సహించేది లేదని సిద్దిపేట జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్ మద్దిపడ్డారు. గురువారం ఓ నిరుద్యోగ సంఘం నాయకులు వారి సమస్యలను ప్రభుత్వం దృష్టి తీసుకుపోయెందుకు చలో ఆసెంబ్లి కార్యక్రమం చేపడితె సిపిఐ పార్టీ ఆనుబందమైన ఆఖిలవిద్యార్థి సంఘానికి ఏలాంటి సంబందం లేకుండ ఆర్థం పర్థం లేని ఆరెస్టులు చేస్తే సిపిఐ పార్టీ పక్షాణ ఆందోళన చేపట్టి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. గురువారం డివిజన్‌లో అన్ని మండలాల చెందిన విద్యార్థి సంఘాల నాయకులను వారి ఆంటి వద్ద ఆరెస్తు చేయడాన్ని ఆసహించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారం చేపట్టి 30నెల్లు కావస్తున్న విద్యారంగంను పూర్తిగా నిర్వీర్యం చేసిందని అలాగే జాబ్‌క్యాలేండర్ ప్రకటించకుండ నిరుద్యోగ యువతలో ప్రభుత్వం ఆడుకుంటందని రాజ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ కేటగిరిల్లో ఉన్న ఆనేక కాళిలను యుద్ద ప్రాతిపదికణ భర్థి చేయాలని డిమాండ్ చేశారు.

## ఎన్నికల హయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్

**ప్రజాపక్షం/బెజ్జంకి :** అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హయంలో ఇచ్చిన హామీలను తక్షనమే అమలు చేయాలని గురువారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఏఐవైఎఫ్ నాయకులను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్టేషన్కు తరలించారు. ఈ సంధర్భంగా మహేస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఎన్నిలక హయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో విఫలమయ్యారని అన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండ నిరుద్యోగ జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## పరుశురాంపల్లి గ్రామంలో మొబైల్ మెడికల్ క్యాంపు

**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండలంలోని కేటీకే ఓసీ3 ప్రాజెక్టు పరిధిలోని పరుశురాంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సిసిఎల్) ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య సిబ్బంది సలహాలు ఇచ్చి తగిన చికిత్స అందించారు.

## ఇల్లు మంజూరు చేయాలని ఎంపిడిఒకి వినతిపత్రం అందజేత

**ప్రజాపక్షం/వాజేడు :** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని మురుమూరు పంచాయతీలో కొంతమంది లబ్ధిదారులకు సర్వే సమయంలో అన్యాయం జరిగిందని, దీని మూలంగా అర్హులైన లబ్ధిదారులు కూడా ఎల్2, ఎల్3 నమోదు చేయడం జరిగిందని, వారిని రిసర్వ్ జరిపించి అర్హుల జాబితాలో చేర్చాలని కోరుతూ వాజేడు ఎంపీడీవో శ్రీకాంత్‌కు అక్కడి ప్రజలు కాంగ్రెస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విక్రాంత్ మాట్లాడుతూ ఈ సమస్య మండల వ్యాప్తంగా ఉందని దాని పరిష్కారం కోసం కృషి చేయాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తల్లాడి పుష్పలత, కాంగ్రెస్ యూత్ నాయకులు కాకర్లపూడి కళ్యాణ్, కాంగ్రెస్ నాయకులు కాకర్లపూడి సత్యనారాయణ, లక్ష్మణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాం అందజేసిన సర్పంచ్

**ప్రజాపక్షం/వాజేడు :** ములుగు జిల్లా వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామం లో అంగన్వాడీ మినీ పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ భరత్ కుమార్ చేతుల మీదుగా గురువారం యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, అంగన్వాడీ ఆయమ్మ, గ్రామ పెద్దలు, తదితరుకు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం కీలకం

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాఫక్షం/సంగారెడ్డి :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏప్రిల్ మాసంలో ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటిన్సీవ్ రివిజన్ కార్యక్రమాన్ని పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కోరారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ ఎస్‌ఊ ఆర్ ప్రిక్రియపై వివరించారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా అర్హత ఉన్న ప్రతి పౌరుని పేరు తప్పకుండా నమోదు కావడం ఏలాంటి పొరపాట్లు లేకుండా జాబితా సిద్ధం కావడం ఎంతో ముఖ్యమని ఆమె పెర్కొన్నారు. ఈ ప్రక్రియలో బూత్ లెవెల్ ఆపీసర్లతో పాటు రాజకీయ పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. అందువల్ల అన్ని రాజీకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్లను ఈ నెల 30 లోగా నియమించి వారి జాబితాను నియోజకవర్గం వారీగా సమర్పించాలని సూచించారు. బిఎల్ఏల నియామకం పూర్తయిని అనంతరం బూత్ లెవెల్ ఆపీసర్లు ,బీఎల్ఏలకు సంయుక్త సమావేశం నిర్వహించి ఎస్ఐఆర్ నిబందనలు విదానాలపై అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్పెషల్ ఇంటిన్సివ్ రివిజన్ ప్రక్రియను సాపీగా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాదురి ఎన్నికల విభాగపు అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మియాపూర్ డిపో లాంగ్ డిస్టెన్స్ సర్వీసులు బిహెచ్ఇఎల్‌లో విలీనం

### బస్సుల సంఖ్య 60 నుంచి 102కి పెరుగుదల

### డిపో మేనేజర్ మోహన్‌రావు

**ప్రజాఫక్షం/ పటాన్‌చెరు :** స్థానిక ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఆర్‌టీసి ) మియాపూర్ డిపోకు చెందిన లాంగ్ డిస్టెన్స్ సర్వీసులను రామచంద్రాపురం బీహెచ్‌ఈ ఎల్ డిపోలో విలీనం చేసింది. గతంలో మియాపూర్ డిపో నుంచి రామచంద్రాపురం స్టార్టింగ్ పాయింట్‌గా ఉండేవి, దీంతో ఇందన ఖర్చు సమయాభావం వంటి సమస్యలు ఎదురువుతూ వచ్చాయి ఈ అంశాన్ని గ్రహించిన రవాణాఖాఖ అదికారులు త్వరగా చర్య తీసుకుని మియాపూర్ డిపో బస్సులను బిహెచ్‌ఈఎల్ డిపోలోమర్జిచేశారు. ఫలితంగ బస్సుల సంఖ్య 60 నుంచి 102 పెరిగింది. ఇది అంతరాష్ట్ర సర్వీసులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రయాణికుల ప్రైవేట్ వాహనాలకు బదులు టీఆర్‌టీసీ బస్సుల్లో ప్రయాణించి లాభం పొందాలని డిపో మేనేజర్ మోహన్‌రావు తెలిపారు. టీఆర్‌టీసీ లో డిజిల్ కొరత ఏమి లేదని అన్ని సర్వీసులను సమయానుగుణంగా నడిపుస్తున్నామని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈ మార్పుతో పటాన్‌చెరు సంగారెడ్డి ప్రాంత ప్రయాణికులకు మరింత సౌకర్యం అందనుంది.

## మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

### మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్

**ప్రజాపక్షం/తొర్రూరు :** చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వలలో చిక్కుకొని మృతి చెందిన మత్స్యకార్మికుడి కుటుంబాన్ని ఆదుకుంటామని మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు. పట్టణ కేంద్రానికి చెందిన మత్స్య కార్మికుడు అలువాల మురళి గురువారం తొర్రూరు పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లి వల చిక్కుకొని మృతి చెందగా మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, స్థానిక నాయకులతో కలిసి మురళి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతుడి సోదరుడు, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి అలువాల సోమయ్య, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ చేపల వేటకు వెళ్లి అనేక మంది మత్స్యకార్మికులు మృతి చెందడం బాధాకరమన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సహకారంతో బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. మత్స్య శాఖ నుంచి పరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పదవ వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేశ్, మాజీ వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, నాయకులు తాళ్లపల్లి బిక్షంగౌడ్, వెలుగు మహేశ్వరి, చిదురాల రవి, జంజిరాల మనోహర్, తూర్పాటి రాంబాబు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

### అవగాహన ప్రచార రథాన్ని ప్రారభించిన కలెక్టర్

**ప్రజాపక్షం/ వరంగల్ :** రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలం దస్రు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని దస్రు తండా, మంగళ తండా గ్రామాలలో ప్రజా పాలనప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం బుధవారం నిర్వహించారుబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అమృత అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాడి రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వలన కలిగే నష్టాలు, పాడి పశువుల ప్రాధాన్యత, వాటి ద్వారా మానవాళికి కలిగే లాభాలను వివరించారు. జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం. బాలకృష్ణ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి లక్షణాలు మరియు నివారణపై సంక్షిప్తంగా వివరించి, ముందస్తు టీకాలే ఉత్తమ రక్షణ అని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా గాలికుంటు వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ రథం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో పర్యటిస్తూ రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ శిబిరంలో పాడి పశువులకు



గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడంతో పాటు, లేగదూడలు, పెద్ద పశువులకు పురుగుమందులు అందించారు. అదేవిధంగా రైతులకు 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేశారు. గాలికుంటు వ్యాధి పశువుల పాల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించి, రైతులకు ఆర్థిక నష్టం కలిగించే ముఖ్యమైన వ్యాధి. ఈ వ్యాధి వైరస్ ద్వారా వ్యాపించి, ముఖ్యంగా సంకరజాతి పశువుల్లో ఎక్కువగా కనిపిస్తుందని. మార్చి, ఏప్రిల్, ఆగస్టు,సెప్టెంబర్ నెలల్లో ఈ వ్యాధి అధికంగా ప్రభలుతుంది. వ్యాధి నివారణ కోసం పశువులకు ముందుగానే టీకాలు వేయించడం అత్యంత అవసరం. మొత్తం 115 పశువులకు టీకాలు అందించామని స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ గైని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కొమ్మాల పశువైద్య అధికారి డాక్టర్ గైని శ్రీనివాస్, డాక్టర్ రాధిక, సిబ్బంది చిరంజీవి, సుమన్, చందు, జితేందర్, గోపాల మిత్రులు ఇస్మాయిల్, రమేష్, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## చోరీ జరిగినచోటే ఎఫ్ఐఆర్

### మొదటిసారి కేసు నమోదు చేసిన గణపురం ఎస్ఐ అశోక్

**ప్రజాపక్షం/గణపురం :** గణపురం మండల కేంద్రంలోని కొత్తపల్లిలో వృద్ధుడిపై దాడి చేసి మెడలోని బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన ఘటనలో గురువారం ఎస్ఐ అశోక్ చోరీ జరిగిన చోటే కేసు నమోదు చేశాడు. గణపురం మండలంలో మొదటిసారిగా చోరీ జరిగిన ప్రదేశానికి వెళ్లి బాధితుల నుండి వివరాలు సేకరించి కేసు నమోదు చేయడం మొదటిసారి కొత్తపల్లి గ్రామంలో ఎర్రబెల్లి మాధవరావు,ఆయన భా ర్య విజయలక్ష్మితో కిరాణం షాపు పెట్టుకుని నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో మూత్ర విసర్జన కోసం వచ్చాడు, అప్పటికే మాటు వేసిన గుర్తు తెలియని దుండగులు ఒక్కసారిగా ఆయనపై దాడి చేసి మెడలోని రెండు తులాల బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని, పారిపోయారు. ఈ దాడిలో మాధవరావు కాలు విరిగింది. విషయం తెలుసుకున్న ఎస్ ఐ అశోక్ బాధితుల వద్దకు వెళ్లి విజయలక్ష్మితో మాట్లాడి వివరాలు సేకరించి కేసు నమోదు చేశాడు. కాగా బాధితుడు ఎర్రబెల్లి మాధవరావు కాలు విరగడంతో వరంగల్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## గుమ్మడిదొడ్లలో రూ.5లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం

**ప్రజాపక్షం/వాజేడు :** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామపంచాయతీలో 5 లక్షలతో ఐదు సిసి రోడ్లు ఉపాధి పథకం కింద మంజూరు అయ్యాయి. 5 లక్షల రూపాయలతో నిర్మాణం చేపడుతున్నారు . ఈ రోడ్లకు గుమ్మడిదొడ్డి సర్పంచ్ బోదెబోయిన భరత్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ మంత్రి సీతక్క, భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చొరవతో నిధులు మంజూరు కావడం జరిగిందని అన్నారు. మరిన్ని నిధులు తీసుకువచ్చి గుమ్మడి దొడ్డి పంచాయతీని అభివృద్ధి చేయడంలో తమ వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే మన ధ్యేయం : డా.రాజబాబు

**ప్రజాపక్షం/కాళేశ్వరం :** మహాదేవపూర్ మండలం, కాళేశ్వర గ్రామ పంచాయతీ పరిధిలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో గురువారం నాలుగో రోజు సామాజిక సేవా కార్యక్రమాలను కాళేశ్వరం గ్రామపంచాయతీ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో నిర్వహించి చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రపరచారు. అనంతరం మహాదేవపూర్ ప్రభుత్వ పశువైద్యశాల వైద్యులు డా.రాజబాబు ఆధ్వర్యంలో వాలంటీర్లకు సామాజిక కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.రాజబాబు మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని ప్రకృతిలోని జీవజాలాన్ని, జంతువులను సంరక్షించడం ద్వారా ఆహ్లాదకరమైన ప్రకృతితో పాటు ఆరోగ్యవంతమైన మానవ సమాజాన్ని నిర్మించవచ్చని, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం మన అందరి బాధ్యతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా।। శ్రీనివాస్, వంగపల్లి పరుశరాములు, చిప్ప రాజేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ కనుకయ్య, కారోబార్ సాయికిరణ్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## టిజిఎన్పీడిసిఎల్‌ను సందర్శించిన బిసి కమిషన్

**ప్రజాపక్షం/హనుమకొండ :** బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి గురువారం హనుమకొండలోని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్పీడీసిఎల్)ను సందర్శించి సంస్థలో రిజర్వేషన్ల అమలులో బీసీలకు జరిగిన అన్యాయాలు, ఇతర అంశాల గురించి సుదీర్ఘంగా విచారించడం జరిగింది.ఈ విచారణ కార్యక్రమంలో విద్యుత్ సంస్థ సిఎండి కె. వరుణ్ రెడ్డి, డైరెక్టర్ (హెచ్ ఆర్ డీ) సి. ప్రభాకర్ మరియు ఇతర అధికారులు కె. మాధవరావు, కె. తిరుమల్‌రావు, కె. రమేష్, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ ఎలక్ట్రిసిటీ బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో బీసీ కమిషన్ సహాయ కార్యదర్శి కె. మనోహర్ రావు, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి కుమారి ఎన్. సునీత, సెక్షన్ ఆఫీసర్ జి. సతీష్ కుమార్, ఇతర సిబ్బంది కూడా పాల్గొన్నారు.